

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 74 | శనివారం 14 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3

## పవన్ కల్యాణ్ క్యాబినెట్ సమావేశానికి హాజరుకాకపోవడంపై రోజా స్పందన



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ

కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



2లో

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం



- నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి
- రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- గ్యాస సరఫరాలో ఇబ్బందుఉల రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

2లో

అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఃూజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు.

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ



2లో

# 'అన్నదాత సుఖీభవ'

2లో

## నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతులకు నిధులను విడుదల చేశారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతుల అభివృద్ధి, సాగునీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మాదకద్రవ్యాల తయారీపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) భారీ కొరడా ఝుళిపించింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పారిశ్రామిక వాడలో ఎన్‌డీపీఎస్ చట్టం-1985 పరిధిలోకి వచ్చే సైకోట్రోపిక్ పదార్థమైన అల్ప్రజోలంను రహస్యంగా తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ గుట్టు రట్టు చేసింది. 'ఆపరేషన్ వైట్ హ్యామర్' అనే కోడ్‌నేమ్‌తో మార్చి 11, 12 తేదీల్లో నిర్వహించిన

## బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

మంత్రి నారా లోకేశ్ సీరియస్ వార్నింగ్



2లో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో రుచి, శుచి, నాణ్యత లేదా పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా హెచ్చరించారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కా

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈరోజు సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, శాంతిభద్రతలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. హెరిటేజ్ సంస్థకు రాయితీలు ఇస్తున్నారంటూ మండిపడ్డారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను 'అప్పుల మంత్రి'గా అభివర్ణించిన పేర్ని నాని,



## 84 మంది నావికుల మృతదేహాలను ఇరాన్ కు పంపించిన శ్రీలంక



2లో

శ్రీలంక తీరానికి సమీపంలో అమెరికా జరిపిన దాడిలో ఇరాన్ నావికులు మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, 84 మృతదేహాలను శ్రీలంక ప్రభుత్వం ఇరాన్ కు పంపించింది. ఈ మేరకు శ్రీలంక రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. మత్తల అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ప్రత్యేక విమానంలో ఈ మృతదేహాలను తరలించారు. మార్చి 11న గాలే చీఫ్ మేజిస్ట్రేట్ సమీర దొడంగోడ ఇచ్చిన ఆదేశాల మేరకు మృతదేహాలను ఇరాన్ రాయబార కార్యాలయ అధికారులకు అప్పగించారు. గాలేలోని నేషనల్ ఆసుపత్రిలో రెండు మొబైల్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్లలో వీటిని భద్రపరిచారు. గాలే హార్బర్ పోలీసులు కోర్టుకు సమర్పించిన అభ్యర్థన మేరకు న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. మార్చి 4న అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు చెందిన ఐరిస్ డేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి టార్పెడోతో దాడి చేసి, ముంచివేసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. "మా జలాంతర్గామి ప్రయోగించిన టార్పెడో దాడిలో ఆ నౌక మునిగిపోయింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఒక శత్రు నౌకను టార్పెడోతో ముంచివేయడం ఇదే తొలిసారి" అని ఆయన పేర్కొన్నారు.

## ఏపీకి భారీగా కేంద్ర నిధులు



2లో

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఊరటనిస్తూ విపత్తు సహాయక నిధులను విడుదల చేసింది. గతేడాది అక్టోబర్‌లో సంభవించిన మొంథా తుపాను, దానివల్ల ఏర్పడిన ఆకస్మిక వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం అదనపు ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు జరిగిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి అదనపు సహాయంగా రూ. 341.48 కోట్లు మంజూరు చేశారు.

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

సీఎం ఫోటో చిన్నదిగా ఉండటంపై వర్మ ఆగ్రహం



2లో

## స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ.10 లక్షల కోట్లు ఆవిరి!

2లో



## అమెరికా సుప్రీం లీడర్‌కు గాయాలు

అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷-లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

## 'అన్నదాత సుఖీభవ'

తాను కూడా రైతు బిడ్డనేనని, రైతుల కష్టాలు తనకు బాగా తెలుసని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఏటా రూ.20,000 అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 భరిస్తోందని వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నామని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత 20 నెలలుగా అనేక సమస్యలను అధిగమిస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణ పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో జలవనరుల యాజమాన్యంపై ప్రత్యేక దృష్టి సారించామని సీఎం పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదితో అనుసంధానం చేసి సాగునీటి సమస్యలను అధిగమించామన్నారు. చెరువుల్లో పూడిక తీసి నీటితో నింపడం వల్ల ఖరీఫ్, రబీ పంటల తర్వాత కూడా జలకళ ఉందన్నారు. దీని ఫలితంగా భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని వివరించారు. కాలువల్లో పూడికతీత, డ్రెయిన్ల ఆధునికీకరణకు ఆదేశాలు జారీ చేశామని, చివరి ఆయకట్టు భూములకు కూడా నీరు అందించే బాధ్యతను సాగునీటి సంఘాలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు తీసుకువస్తున్నామని, డిజిటల్ క్రాప్ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు రూ.810 కోట్ల రాయితీ అందించామని, రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని చెప్పారు. డిమాండ్ ఆధారిత పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తామని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి గన్నవరం విమానాశ్రయం నుంచి ఎగుమతులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలవరం పూర్తయితే కృష్ణా డెల్టా ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందని, రాష్ట్రంలో సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

ఈ మెరుపు దాడుల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది. పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రసాయనాల తయారీ యూనిట్ ముసుగులో పూర్తిస్థాయి పారిశ్రామిక వసతులతో అల్ప్రజోలం తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిపిన సోదాల్లో రూ.47 కోట్ల విలువైన 237 కిలోల అల్ప్రజోలంతో పాటు, 800 కిలోలకు పైగా కీలక ముడి పదార్థాలు, 2,860 లీటర్ల వివిధ రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రియాక్టర్లు, డ్రైయర్లు, సెంట్రిఫ్యూజ్ వంటి భారీ పారిశ్రామిక పరికరాలను సీజ్ చేసినట్లు డీఆర్ఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇది వ్యవస్థీకృతంగా, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ తయారీ కేంద్రమని అధికారులు నిర్ధారించారు. ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. రసాయన, ఫార్మా రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఓ కెమిస్ట్ ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తేలింది. అతడికి మరో వ్యక్తి సహకరిస్తూ హైదరాబాద్‌లో ముడి పదార్థాల సేకరణ, తయారైన డ్రగ్స్ పంపిణీ బాధ్యతలను చూసుకునేవాడు. వీరిద్దరూ అల్ప్రజోలం అక్రమ తయారీ కోసమే ఈ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు సూత్రధారులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా డీఆర్ఐ తన నిఘాను పటిష్ఠం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఎనిమిది రహస్య డ్రగ్ తయారీ కేంద్రాలను ఛేదించినట్లు అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి సమాజాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని డీఆర్ఐ పునరుద్ఘాటించింది.

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని

ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పక్కా ఆధారాలతో నిజాలు మాట్లాడారని, వాటిని అబద్ధమని నిరూపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3.27 లక్షల కోట్ల అప్పు చేసినట్లు జీవోలు ఉన్నాయని, కానీ అప్పులు కేవలం లక్ష కోట్లేనని తప్పుడు లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ లెక్కలపై వారం రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు పెరుగుతున్నాయని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను వేధిస్తే చర్యలు తీసుకోకపోగా, తిరిగి ఆమెపైనే కేసులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. మహిళలను వేధిస్తే అదే వారికి చివరి రోజు అన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అలాగే హాస్టళ్లలో పిల్లలకు సరైన భోజనం అందడం లేదని, మైలవరం స్కూల్ ఘటనలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి క్రికెట్ చూస్తున్నారని, ఆయనకు విద్యార్థుల కష్టాలు పట్టడం లేదని అన్నారు. హెరిటేజ్ సంస్థ అప్‌గ్రేడ్ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలంట అంటూ ధ్వజమెత్తారు. కరెంటు బిల్లుల్లో కూడా రాయితీలు కల్పిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు నియామకంపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమ సంబంధాల ఆరోపణలు ఉన్న వ్యక్తికి పవిత్రమైన టీటీడీ పదవి ఎలా ఇస్తారని నిలదీశారు.

## 84 మంది నావికుల మృతదేహాలను ఇరాన్ కు పంపించిన శ్రీలంక



అయితే, ఈ దాడి గురించి అమెరికా తమకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని శ్రీలంక ప్రభుత్వం స్పష్టం చేసింది. ఘటనపై శ్రీలంక ఆరోగ్య, ప్రసార శాఖ మంత్రి నళింద జయతిస్స మాట్లాడుతూ, విషయం తెలిసిన వెంటనే తమ నౌకాదళం స్పందించి సహాయక చర్యలు చేపట్టిందని చెప్పారు. ఈ దుర్ఘటనలో మొత్తం 87 మృతదేహాలను వెలికితీయగా, 32 మందిని ప్రాణాలతో కాపాడినట్లు తెలిపారు. వీరిలో 10 మంది ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరిగిన నౌకాదళ విన్యాసాల్లో ఈ ఇరాన్ యుద్ధనౌక పాల్గొన్నట్లు సమాచారం.

## స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ.10 లక్షల కోట్లు ఆవిరి!

భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం నాడు భారీ నష్టాలు చవిచూసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా సూచీలు కుప్పకూలడంతో, ఇన్వెస్టర్ల సంపద కేవలం ఒక్కరోజే ఏకంగా రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరైంది. ఈ భారీ పతనంతో బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.429 లక్షల కోట్లకు పడిపోయింది. ఈ వారంలో మొత్తం నష్టం రూ.20 లక్షల కోట్లకు చేరినట్లు అంచనా. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య పెరుగుతున్న యుద్ధ మేఘాలు మార్కెట్లను తీవ్రంగా భయపెట్టాయి. హార్ముజ్ జలసంధి మూసివేత పరిణామాలతో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 100.61 డాలర్లకు చేరింది. చమురు ధరల పెరుగుదల దిగుమతుల బిల్లును పెంచుతుందనే ఆందోళనతో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయి 92.45కు పడిపోయింది. దీనికి తోడు, అమెరికాలో బాండ్ యీల్డ్స్ పెరగడంతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) భారత మార్కెట్ల నుంచి పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకుంటున్నారు. గత 10 రోజులుగా అమ్మకాలు కొనసాగిస్తున్న ఎఫ్ఐఐలు, ఒక్క గురువారమే రూ.7,050 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. మొత్తం 10 సెషన్లలో రూ.57 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ పరిస్థితులు కొనసాగితే మార్కెట్లు మరింత పతనం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తూ, ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## అమెరికా సుప్రీం లీడర్‌కు గాయాలు

కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడ్డారని, గుర్తుపట్టలేని విధంగా మారినట్లు భావిస్తున్నామన్నారు. అయితే, వీటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించలేదు. పెంటగాన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని అంతం చేయడంపైనే అధ్యక్షుడు ట్రంప్ దృష్టి పెట్టారని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమం ముగింపే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇప్పటివరకు 15వేల లక్ష్యాలపై దాడులు చేశామన్నారు. మిగతా అన్ని స్థావరాలను ధ్వంసం చేయాలని యోచిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దాడులు మరింత తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రాథమిక పాఠశాలపై ఎలా దాడి జరిగిందని అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేసిన పీట్ హెగ్సెత్.. అమెరికా ఎన్నడూ పౌరులను లక్ష్యంగా చేసుకోదన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపేందుకు అమెరికా సెంట్రల్ కమాండ్‌తో సంబంధం లేని ఓ అధికారిని నియమించామన్నారు. వాస్తవాలను తెలుసుకున్న తర్వాత.. ఆ వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

## నేటి నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం.



**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):** నేటి నుండి ప్రారంభం కానున్న 2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలకు కేసముద్రం మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. వార్షిక పరీక్షలకు హాజరు కానున్న మొత్తం 634 మంది విద్యార్థులలో కేసముద్రం స్టేషన్ హైస్కూల్లో 180 మంది, కేసముద్రం విలేజ్ హైస్కూల్లో 144 మంది, కల్వల హైస్కూల్లో 150 మంది, మోడల్ స్కూల్లో 160 మంది విద్యార్థులు కేటాయించబడ్డారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, మొత్తం 41 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలు నిర్వహించడానికి కేటాయించబడ్డారని, పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రైతులకు ఉగాది కానుక: 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులు విడుదల

**నంది పత్రిక -డోన్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'మంచి ప్రభుత్వం - రైతన్న సేవలో' కార్యక్రమంలో భాగంగా, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం, సూరంపల్లి వేదికగా 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 3.0' నిధులను శుక్రవారం విడుదల చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొని, రైతులకు అందుతున్న ఆర్థిక భరోసాపై హర్షం వ్యక్తం చేశారు. రూ. 20,000 ఆర్థిక సాయం లక్ష్యం పూర్తిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయాన్ని అందించే ప్రక్రియ ఈ మూడో విడతతో విజయవంతంగా పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కో రైతు ఖాతాలో రూ. 6,000 (కేంద్ర వాటా రూ. 2,000 + రాష్ట్ర వాటా రూ. 4,000) జమ అయ్యాయి. ఈ విడత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 2,676 కోట్లు వెచ్చించాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల్లో రూ. 14,000 అందించిన ప్రభుత్వం, నేటి రూ. 6,000తో కలిపి ఏడాదికి ప్రకటించిన రూ. 20,000 సాయాన్ని పూర్తి చేసింది. రైతు సంక్షేమమే ధ్యేయం - మన్నె సుబ్బారెడ్డి ఈ సందర్భంగా ఏపీ ఎస్ ఎస్ డి సి ఎల్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వం అండగా ఉంటోంది. ఉగాది పండుగ ముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం వారి సాగు అవసరాలకు ఎంతో ఊరటనిస్తుంది" అని పేర్కొన్నారు.



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు. తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.


## బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు:

సీతమ్మ పేరుతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంపై కుట్రలు చేసినా, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం తారక రామానగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో భోజనం బాగాలేదంటూ ఆ స్కూల్ హెడ్మాస్టర్ జాన్ స్వయంగా విద్యార్థులను తప్పుదోవ పట్టించి, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఘటనపై అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఇలాంటి కుట్రపూరిత ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. మన పిల్లలకు పెట్టే భోజనంపై ఎంత శ్రద్ధ తీసుకుంటామో, ప్రభుత్వ బడుల్లోని పిల్లల విషయంలో అంతకంటే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భోజనం సిద్ధమయ్యాక, విద్యార్థులకు వడ్డించడానికి ముందుగా ప్రతిరోజూ ఒక టీచర్ తప్పనిసరిగా రుచి చూడాలని, నాణ్యతను నిర్ధారించాలని స్పష్టం చేశారు. పథకంలో సమూల మార్పుల కోసం, రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచేందుకు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. వారానికి ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని ఏదో ఒక పాఠశాలను సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేయాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లుంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, ఫిర్యాదులను నేరుగా 'లీప్' యాప్ ద్వారా తెలియజేయవచ్చని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

సీఎం చంద్రబాబుకు అవమానం జరిగిందంటూ టీడీపీ నేత, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉందంటూ, వర్మ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. పిఠాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్మ, వేదికపై ఉన్న ఫ్లెక్సీని గమనించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు చిత్రాన్ని చిన్నదిగా ముద్రించి అవమానించారని ఆయన ఆరోపించారు. "ముఖ్యమంత్రికి గౌరవం లేని చోట నేను కూర్చోలేను" అని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వేదిక ఎక్కకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు. బయటికి వచ్చిన తర్వాత టీడీపీ నాయకులపై వర్మ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఫోటో గురించి ముందే చూసుకోవాలి కదా... పార్టీలో ఉంటూ ఏం చేస్తున్నారు? అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడి ఫోటో రెవెన్యూ స్టాంప్ అంత చిన్నదిగా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పార్టీలకు అతీతంగా అందరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మొన్న సంక్రాంతి సంబరాల్లోనూ ఇలాగే జరిగిందని అన్నారు. దాదాపు ఐదారుసార్లు ఇటువంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇవాళ పారిశుద్ధ్య కార్మికుల శిక్షణ కార్యక్రమంలో తాను వేదిక ఎక్కినా, కార్యకర్తలు ఊరుకోలేదని వర్మ వెల్లడించారు.

## ఏపీకి భారీగా కేంద్ర నిధులు



ఏపీతో పాటు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, జమ్మూకశ్మీర్ వంటి మొత్తం 6 రాష్ట్రాలకు కలిపి రూ. 1,912.99 కోట్ల నిధులను కేంద్రం ఆమోదించింది. గత ఏడాది సంభవించిన వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, భూపాతాలు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ నిధులు కేటాయించారు. మొంథా తుపాను వల్ల ఏపీలో సుమారు రూ. 6,300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి, తక్షణ సాయం అందించాలని గతంలోనే కేంద్రాన్ని కోరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటికే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ాణ=ఫీ) కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేసిన కేంద్రం, ఇప్పుడు అదనపు సాయం అందించడం ద్వారా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తోడ్పాటునందించింది.

# రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ





### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, నంది పత్రిక......**సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు.. ఈరోజు మనం 1414లో జన్మించిన మొల్లమాంబ గారి జయంతి వేడుకలు జరుపుకుంటున్నాం అన్నారు. ఆ కాలంలోనే ఆమె సంస్కృతాన్ని అభ్యసించారన్నారు. అది చాలా కష్టమైన భాష అయినప్పటికీ, అటువంటి సమయంలోనే ఆమె సంస్కృతం నుండి తెలుగులోకి రామాయణాన్ని అనువదించారన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు కేవలం 35% - 36% మాత్రమే ఉందన్నారు. కానీ 650 ఏళ్ల క్రితమే ఆమె అంత బాగా చదువుకుని రామాయణాన్ని అనువదించారన్నారు. ఆమె ధర్మం, భక్తి, నీతి వంటి అంశాలపై దృష్టి సారించారన్నారు. ఒక కవిగానే కాకుండా, ఆ కాలంలోని సామాజిక సమస్యల పైన కూడా ఆమె ఎంతో రాశారన్నారు. మహిళ మరియు పురుషులు ఇద్దరికీ అన్ని రంగాల్లో రాజకీయ, సామాజిక, విద్యా లేదా ఉద్యోగ రంగాలైనాసమానమైన హక్కులు ఉండాలన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాలా పురోగతి ఉందని, ఇంకా చాలా సాధించాల్సి ఉందన్నారు. గతంలో మన జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు కేవలం 35%-36% మాత్రమే ఉండేది, కానీ ఇప్పుడు 6వ తరగతి వరకు చూస్తే అబ్బాయిలు మరియు అమ్మాయిల సంఖ్య దాదాపు సమానంగా ఉందన్నారు. అయితే, 10వ తరగతికి వచ్చేసరికి ఈ సంఖ్య మళ్ళీ తగ్గిపోతుందన్నారు. 10వ తరగతిలో దాదాపు 60 మంది అబ్బాయిలు ఉంటే, కేవలం 40 మంది అమ్మాయిలే కనిపిస్తున్నారన్నారు. పై తరగతులకు వెళ్లేకొద్దీ ఈ శాతం ఇంకా తగ్గుతోందన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారికి వారి తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛ మరియు అందించిన మద్దతుకు గాను 650 సంవత్సరాల తర్వాత కూడా మనం ఆమె పేరును గుర్తుంచుకుంటున్నామన్నారు. అలాగే, మీ ఇంట్లో ఉన్న అమ్మాయిలకు మీరు మద్దతు ఇస్తే, ఖచ్చితంగా రాబోయే 50 లేదా 100 సంవత్సరాలలో మీ కూతురి పేరును లోకం గుర్తుంచుకుంటుందన్నారు. ఇక్కడ హాజరైన చాలా మంది నాయకులు మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, సంబంధిత అంశం గురించి ఖచ్చితంగా పరిశీలించి, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, కుమ్మర/శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, కుమ్మర/శాలివాహన సంఘం నాయకులు ఇతర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ హరికథా విద్వాంసుడు తాటికొండ సాయిరాం హఠార్మరణం

### -తాటికొండ సాయిరాం మృతి కళారంగానికి తీరనిలోటు



**కర్నూలు ప్రతినిధి. మార్చి 13. (నంది పత్రిక ):**అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుడు, ప్రముఖ హరికథా విద్వాంసుడు తాటికొండ సాయిరాం (53 సంవత్సరాలు) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. కర్నూలు నగరంలో పుట్టి, తన తండ్రి తాటికొండ గణేశ్ భాగవతార్ వద్దనే హరికథా విద్యను అభ్యసించి, బాల్యం నుండే హరికథను వృత్తిగా ఎంచుకుని, సనాతన ధర్మవ్యాప్తికై కర్నూలు జిల్లాతోపాటు రాష్ట్రంలోని అనేక ప్రదేశాలలో హరికథ విద్యను ప్రదర్శించి, ప్రముఖులచే ఎన్నెన్నో సన్మానాలు పొందిన తాటికొండ సాయిరాం అకాల మరణవార్త తీవ్రంగా కలచివేసిందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, లలితా పీఠం పీఠాధిపతులు శ్రీగురు సుబ్రహ్మణ్యం స్వామి, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు ఘన నివాళులు అర్పించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# గన్నవరంలో త్వరలో 'ఏపీ సీడ్స్ట్రైనింగ్ సెంటర్' ప్రారంభం చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి



**నందిపత్రిక –డోన్** గన్నవరంలో నూతనంగా నిర్మించిన ఏపీ సీడ్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం త్వరలోనే ప్రారంభానికి సిద్ధం కానుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వెల్లడించారు. శుక్రవారం గన్నవరంలోని ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న "సీడ్స్ స్టాక్ గోడౌన్"ను స్వయంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న విత్తనాల నాణ్యతను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, రానున్న సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తన సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోడౌన్లలో నిల్వ ఉన్న విత్తన సంచుల భద్రత, నిల్వ సామర్థ్యంపై అధికారులకు కీలక సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన ట్రైనింగ్ సెంటర్ భవనాన్ని సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే విత్తన శుద్ధి, నాణ్యత ప్రమాణాలపై రైతులకు, సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. విత్తనాల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని, రైతులకు మేలైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫా అందించిన నారాయణ పాండే స్కూల్





### -రంజాన్ సందర్భంగా 250 మంది పేదలకు సహాయం

**నంది పత్రిక నంద్యాల మార్చి 14** ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హై స్కూల్లో ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో ని నారాయణ పాండే హై స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మ ద్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది ఇందులో దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీరు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని విరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పఠించడం జరుగుతుందని అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళ్లు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ...



**కర్నూలు నంది పత్రిక......** తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించి , రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ లు మాట్లాడుతూ ...తెలుగు సాహిత్యంలో మొల్ల కవిత్వం ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె రచనలు తెలుగు భాషకు అమూల్యమైన సంపదగా నిలిచాయన్నారు. ఆమె రచనలు అనాటి మహిళల్లో చైతన్యం, జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. ప్రతి ఒక్కరూ సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకుని గొప్ప వ్యక్తుల ఆదర్శాలను అనుస రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్, ఎఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## తొలి తెలుగు మహిళా కవయిత్రిగా ప్రసిద్ధి చెందిన మొల్ల జయంతి

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి



**కర్నూలు నంది పత్రిక.......**తొలి తెలుగు మహిళా కవయిత్రిగా ప్రసిద్ధి చెందిన మొల్ల జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మొల్ల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళలు కూడా సాహిత్య రంగంలో ప్రతిభ చూపగలరని ఎంతో కాలం క్రితమే మొల్ల గారు నిరూపించారని అన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి మొల్ల జీవితం ప్రేరణగా నిలుస్తుందని, వారి సాహిత్య వారసత్వాన్ని ప్రతి తరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్వీ విజయ మనోహరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా విభాగం సభ్యులు మరియు అభిమానులు పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు,టౌన్ ప్రెసిడెంట్ బబ్లూ, కార్పొరేటర్ మునియమ్మ,మంగమ్మ,కమల,గద్దరాశేఖర, మల్లి,కంటు,గ్యాస్ సీను,భాష,రాము,శ్రవణ్, పూర్ణ, భరత, నాగరాజు, కన్నా తదితరులు పాల్గొన్నారు.



# గుంతల రహిత రహదారులే లక్ష్యం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు నంది పత్రిక....** నగర పరిధిలో గుంతల రహిత రహదారులే ప్రభుత్వ లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కృష్ణనగర్ ఐటీసీ, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో జరుగుతున్న గుంతల పూడ్చివేత పనులను పరిశీలించారు. నగరంలోని రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి వేగంగా పూడ్చివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధిలో రూ.87 లక్షల వ్యయంతో మొత్తం 487 గుంతలను పూడ్చివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రహదారుల మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైపులైన్లను పరిశీలించారు. నగరంలో వీలైనంత త్వరగా తాగునీటి పైపులను మార్చాలని, ట్యాప్ పైపులు ఉన్న చోట్ల సంబంధిత యజమానుల నుండి సామాగ్రి తీసుకుని మార్పులు చేయాలని సూచించారు. అతిసారం ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒమన్‌లో డ్రోన్ దాడి... ఇద్దరు భారతీయులు మృతి

డ్రోన్ దాడి కారణంగా ఒమన్ దేశంలో ఇద్దరు భారతీయులు మృతి చెందారు. ఒమన్‌లోని సోహార్ నగరంలో ఈ దాడి జరిగింది. దాడిలో మరో పదకొండు మందికి గాయాలు అందులో 10 మంది భారతీయులేనని తెలుస్తోంది. ఐదుగురు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. చికిత్స పొందుతున్న వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని వెల్లడించింది. డ్రోన్ దాడిలో గాయపడిన మిగిలిన వారు కూడా చికిత్స పొంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఒమన్ అధికారులు, సంబంధిత కంపెనీ ప్రతినిధులతో టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. వారికి అవసరమైన సాయం అందిస్తున్నామని వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 1.50 లక్షల మంది భారత్‌కు వచ్చినట్లు భారత విదేశాంగ తెలిపింది. ఒమన్ డ్రోన్ దాడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. ఒమన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం, సోహార్‌లో రెండు డ్రోన్ దాడులు జరిగాయి. ఇందులో ఒకటి అల్ అవి ఇండస్ట్రియల్ జోన్‌ను తాకిందని, ఇక్కడ పనిచేసే భారతీయులు ఇద్దరు మృతి చెందారు.

# బధిర బాలికలకు కుట్టు మిషన్లు అంద చేసిన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా నవజీవన్ బధిర బాలికలకు కుట్టు శిక్షణ కోసం డాక్టర్ నర్మద,డాక్టర్ మాధవి ల సౌజన్యంతో**

**దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించాలి: డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద**

**నంద్యాల మహిళా వైద్యుల సామాజిక సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష్ణ**



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక ) అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు కుట్టు నైపుణ్య శిక్షణ కోసం రెండు కుట్టు మిషన్లు విరాళంగా అందజేశారు. నంద్యాల మహిళా వైద్య విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ల సౌజన్యంతో ఈ కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్యులు ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడంతోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా విస్తృత సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద మాట్లాడుతూ దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించడం అవసరం అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహకారం వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వారి అభివృద్ధికి తమ సహకారం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బధిరుల పాఠశాల బాల బాలికలు, పాఠశాల నిర్వాహకులు భాస్కర్,రాజశేఖర్, సిస్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం,(అన్నం,పప్పు,కర్రీ) ప్రారంభించారు.

**నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్**





నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం పక్కన సలీం నగర్ వెళ్లే దారిలో నాలుగు నెలలుగా ఒక్క రూపాయికే ప్లేట్ పుల్కా,కర్రీ, పప్పు, ఒక్క రూపాయికే కలర్ రైస్,కర్రీ, 1రూపాయికే జొన్న రొట్టె, పప్పు నిరంతరాయంగా కొనసాగుతా ఉన్న నేపథ్యంలో ఈరోజు వినూత్నంగా కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించారు. నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. ఎంతో మంది ప్రజలు నంద్యాల జిల్లా లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు తమపని కొరకు ఎంతోమంది వస్తూ ఉంటారు అలాంటి సమయంలో వారందరికీ కమ్మని రుచికరమైనటువంటి భోజనం అతి తక్కువ ధరలో అందించాలని అటువంటి సదుద్దేశంతో ఇప్పటికే పుల్కాలు,కలర్ రైస్ జొన్న రొట్టెలు అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే ఈరోజు నుండి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం అందించాలని సంకల్పంతో ఒక్క రూపాయికే భోజనం ప్రారంభించారు. ఈ విషయాన్ని నంద్యాల నియోజకవర్గంలోకి తెలియజేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమాలన్ని సజావుగా ముందుకు వెళ్లడానికి నంద్యాల నియోజకవర్గ పెద్దలు,మా శ్రేయోభిలాషులు,స్నేహితులు,ప్రజలు అందరూ మాకు అన్ని వివరాలు మాకు సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతి పత్రం అందజేసిన నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు





నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం నాడు స్థానిక నంద్యాల క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకముగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సుమారు 2,000 కు పైగా కుటుంబాలు ప్రత్యక్షంగా టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయిని . ఏడాది పొడవునా ఉండే పని కంటే, రంజాన్ మరియు ఉగాది వంటి పండుగల సమయంలోనే టైలర్లకు చేతినిండా పని దొరుకుతుందని . ఈ ఆదాయమే అనేక కుటుంబాలకు ఏడాది పొడవునా జీవనాధారం అని . రెండవ శనివారం లేదా ఇతర రోజుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే, మిషన్లు ఆగడం వల్ల పనులు సకాలంలో పూర్తికాక టైలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని . కావున, టైలర్ల జీవనోపాధిని పరిగణనలోకి తీసుకుని, విద్యుత్ శాఖ ద్వారా చేపట్టే నిర్వహణ పనులను వచ్చే వారానికి వాయిదా వేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రి ఫరూక్ గారిని వినతి పత్రంలో కోరారు . ఈ విన్నపంపై మంత్రి ఫరూక్ గారు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శేఖర్ (ప్రభు టైలర్స్), 11 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి అఫ్జల్ బాషా , టౌన్ అధ్యక్షులు కె. మగ్బుల్ బాషా (వీనస్ టైలర్స్) మరియు గౌరవ సలహాదారుడు జమాల్ బాషా, అసోసియేషన్ సభ్యులు మహబూబ్ బాషా, సురేష్, రవి, ప్రసాద్, అబ్దుల్లా ఆనంద్ , అల్లా ప్రకాష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెట్ పై నిఘా పెంచండి

**-సన్నల సాయిరాం రెడ్డి.**



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక ) దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఓవైపు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ప్రజలను వ్యాపారస్తులను ఆందోళన కలిగిస్తుంది యుద్ధం కారణంగా నిలువలు సమృద్ధిగా ఉన్నప్పటికీ ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని వాణిజ్య సిలిండర్లను రెట్టింపు దరకు విక్రయిస్తున్నారు వీటివలన హోటల్, రెస్టారెంట్లు వ్యాపారం పూర్తిగా దెబ్బ తినడమే కాక మూసివేసే పరిస్థితి ఏర్పడుతుంది దీంతో పాటు ఇంటిలో వినియోగించే గ్యాస్ సిలిండర్లు కూడా బ్లాక్ లో విక్రయించే అవకాశం ఉంది కృత్రిమ కొరత సృష్టించకుండా తాజాగా నిత్యవసర సరుకుల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రయోగించింది.పౌరులకు అందుబాటు ధరల్లో నిత్యవసర సరుకులు లభించేలా చూడటం కొరతను నిర్వహించడం బ్లాక్ మార్కెట్ నిలువలను నియంత్రించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 1955 లో నిత్యవసర సరుకులు చట్టాన్ని తీసుకొచ్చింది ఆహార భద్రతను కాపాడేందుకు రిటైల్ ద్రవయోల్బణం అదుపులో ఉంచేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుంది ఈ చట్టంలో సెక్షన్ 3 క్రింద నిత్యవసరాలు ఉత్పత్తి సరఫరా పంపిణీ నియంత్రించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది మార్కెట్ స్థిరత్వాన్ని కాపాడే దిశగా నిలువలు పరిమితి పై ఆంక్షలు విధించారు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అక్రమార్కులు కృత్రిమ కొరత సృష్టించి వాణిజ్య, ఎల్పిజి సిలిండర్లను బ్లాక్ లో విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవడం వల్ల సామాన్య ప్రజలకు ఈ భారం పడకుండా ఉంటుందని గౌరవ డిఆర్ఓ గారికి వినతి పత్రం ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహ, యువరాజ్ ,దేవా పాల్గొన్నారు

## కర్నూలులో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



కర్నూలు నంది పత్రిక.... కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో, జిల్లా కుమ్మర సంక్షేమ సంఘం సహకారంతో తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శరీన్ నగర్‌లో ఉన్న శాలివాహన నిర్మాణ కళ్యాణ మండప ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది.

**మొల్ల సేవలు చిరస్మరణీయం** ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం జిల్లా ఓ బి సిమోర్చ అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ మాట్లాడారు. తెలుగు సాహితీ వనంలో మొల్ల రామాయణం ద్వారా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మొల్ల, మహిళా లోకానికే గర్వకారణమని కొనియాడారు. ఆమె పట్టుదల మరియు సాహిత్య కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**ఈ వేడుకలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొని మొల్ల చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు: బంగారప్ప: ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జిఅశోక్: జిల్లా ఇంచార్జినాగన్న: జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు వీరితో పాటు జిల్లా ఓబీసీ మోర్చా కార్యకర్తలు, జిల్లా కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు మరియు శాలివాహన కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా, ఉత్సాహంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## గుర్రపు డెక్కల నివారణకు చర్యలు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు నంది పత్రిక.... నగర పరిధిలోని నదులు, కాలువల్లో గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం నగష్వేర ఆలయం సమీపంలోని తుంగభద్ర నది పరిసరాలు, కేవీఆర్ కళాశాల సమీపంలోని కే.సీ కెనాల్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తుంగభద్ర నది, హంద్రీ నది, కే.సీ కెనాల్ ప్రాంతాల్లో గుర్రపు డెక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైన చోట్ల డ్రోన్ సాయంతో హైపో ద్రావణాన్ని పిచికారీ చేయనున్నట్లు చెప్పారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే చెత్త చెదారంను తిప్పల ద్వారా తొలగిస్తూ శుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా గుర్రపు డెక్కల నివారణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈ శ్రీనివాసన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రముఖుల ఆశీస్సులు.



బేతంచెర్ల మార్చి 13 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణం శ్రీ సరస్వతి శిశుమందిరం హైస్కూల్నందు 10 వ తరగతి విద్యార్థులు, శ్రీ సరస్వతి మాత ఆలయం లో పూజ లో పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ ఈఎస్ మారుతీ కృష్ణన్, సెక్రటరి సముద్రాల మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో జరిగిన 'విజయీభవ "అనే కార్యక్రమం లో విద్యార్థులు అందరికి హాల్ టికెట్స్ అందజేయడం జరిగింది. 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో విజయం సాధించి, పాఠశాల కు మరియు తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని పలువురు అభిలాష వ్యక్తం చేశారు. విద్యార్థులు అందరూ విజయం సాధిస్తాం అని ధృడ సంకల్పం తెలియ చేశారు. విద్యార్థులు పరీక్ష సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించ వలసిన నియమాలు,ఎక్కువ మార్కులు సాధించడానికి మెలుకువలు సముద్రాల మద్దిలేటి స్వామి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో గుండా గోపాల్, ఎం మధు మోహన్ రెడ్డి,అనుముల మాణిక్యం శెట్టి, సురేష్ బాబు, రోటరీ క్లబ్ సభ్యులు అశ్వత్త నారాయణ, వీర భద్ర రెడ్డి, ప్రేమ్ స్వరూప్,మగ్బుల్ హుశేన్, ఎస్ ఆర్.ఎస్ ట్రేడర్స్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం.



బేతంచెర్ల మార్చి 13 ( నందిపత్రిక ). ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాపితంగా ఈ నెల 16 సోమవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభ మగు చున్నాయి. బేతంచెర్ల మండలంలో పదవ తరగతి పరీక్షలు 6 సెంటర్లు ఏర్పాటు చేయడమైమది. అవి 1) జిల్లా పరిషత్ హై స్కూల్ (ఆర్ఎస్. రంగాపురం). 2) పాణ్యం సిమెంట్స్ హై స్కూల్ ( సిమెంట్ నగర్ ). 3)శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ ( బేతంచెర్లటౌన్ ). 4) శ్రీ సుమేదా హై స్కూల్ ( బేతంచెర్ల టౌన్ ). 5) గ్రేస్ హై స్కూల్ ( బేతంచెర్ల టౌన్ ). 6) ఎస్ టి. అన్నీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ( బేతంచెర్ల టౌన్ ). నందు టెన్త్ పబ్లిక్ పరీక్షలు నిర్వహింతురని తెలిపారు.

## రాజానగరం హైస్కూల్లో సరస్వతి పూజ సందర్భంగా కోలాటం

**వివిధ సంస్కృతిక కార్యక్రమంలో సందడి చేసిన విద్యార్థిని విద్యార్థులు**



శిరివెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్లమండల పరిధిలోని రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఆత్మీయ వేడుకలు సరస్వతి పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి అధ్యక్షతన కోలాటం గురువు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు.

**వివిధ పరిమళ పుష్పాలతో సరస్వతి దేవి విగ్రహాన్ని అందంగా చేసి అలంకరించారు.**

అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి, జానపద, పాటలతో ఆడుతూ పాడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టు అయింది .వీటివల్ల కండరాల బలాన్ని పెంచి, ఏకాగ్రతను పెంచుతాయి. కోలాటం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తిలకరించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులుపాల్గొన్నారు.



## సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంలో చేయడంతో పాటు వివిధ డిమాండ్లపై కార్మికులు ఈ నోటీసు ఇచ్చారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు వెళతామని హెచ్చరించారు. సమ్మె తేదీపై 14 రోజుల తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ఆర్టీసీ ఎండీ అందుబాటులో లేకపోవడంతో పేషీలో నోటీసులు ఇచ్చింది. లేబర్ కమిషనర్ కార్యాలయంలోనూ నోటీసులు ఇచ్చింది. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని ఆర్టీసీ జేఏసీ కోరింది. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలని, పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు

# కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి





## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

**నంద్యాల బ్యూరో, మార్చి, 13(నంది పత్రిక):–** కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి జగ్గయ్య వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలాన్ని అందరూ మెచ్చేలా రచించిన కవయిత్రి మొల్ల అని కొనియాడారు. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. అందుకే ప్రభుత్వం ఇప్పుడు మొల్ల జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేలా అధికారిక ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందింది.

ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయల సమయంలోనిదని కూడా ప్రసిద్ధి. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయంగా ఉంటాయన్నారు. మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుందని, ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో వ్రాయడం జరిగిందన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదన్నారు.

# అవినీతి కేంద్ర బిందువు ఆర్ యూ రిజిస్ట్రార్ ను తొలగించాలి.

## అన్యాక్రాంతమైన యూనివర్సిటీ భూములను కాపాడండి.

### ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎ,పిడిఎస్ యు, ఆర్ పిఎస్ఎఫ్ సంఘాల నాయకుల విజ్ఞప్తి. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప కు వినతి పత్రం అందజేత.



**కర్నూలు నంది పత్రిక.....**రాయలసీమ యూనివర్సిటీ ఖజానాకు కన్నం వేసిన రిజిస్ట్రార్ ను తొలగించి, అన్యాక్రాంతమైన యూనివర్సిటీ భూములను కాపాడాలని ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ,పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె.రమణ, ఆర్ పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.నాగరాజు లు డిమాండ్ చేశారు. శుక్రవారం యూనివర్సిటీ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అనేక అవినీతి,అక్రమాలకు నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చే నిధులు దుర్వినియోగానికి పాల్పడుతూ, సొంత ఖాతాల్లోకి నిధులు మళ్లించుకుంటూ, విద్యార్థులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పరీక్షల విభాగాలకు వచ్చిన నిధులను ఉద్యోగులకు చెల్లిస్తున్నారని, యూనివర్సిటీ కి ప్రధాన అకౌంట్లో ఉన్న ఖజానాను ఖాళీ చేసి, అప్పుల ఊబిల్లోకి నెట్టి, యూనివర్సిటీ పరిధిలో ఉండే ఫీజులను పెంచి, విద్యార్థులపై అదనపు భారం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ల విషయంలో రిజిస్ట్రార్ ఏకచక్రాధిపత్యం చలాయిస్తూ, ముడుపులు ముట్టజెప్పితే, అనుకూలంగా ఉన్న వారికే కాంట్రాక్టులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. నామమాత్రపు కమిటీలను నియమించి, కమిటీ సభ్యులుగా ఉన్నవాళ్లు అనుకూలంగా వ్యవహరించాలని ఒత్తిడి చేయడం జరుగుతుందని అన్నారు. రిజిస్ట్రార్ వ్యవహారంపై వీసీకి ఫిర్యాదు చేసిన కేవలం మాటలు చెప్పి, సాగనంపుతున్నారని అన్నారు. రిజిస్ట్రార్ బాధ్యతల నాటి నుంచి అనేక అవినీతి, అక్రమాలకు తెర లేపారని అసహనం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ కి సంబంధించిన భూములు ఎకరాల్లో అన్యాక్రాంతమయ్యాయని, సారీ వాటి పరిరక్షణకు వర్సిటీ అధికారులు ఎలాంటి చేపట్టడం చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర ప్రైవేట్ వ్యక్తులు యదేచ్ఛగా కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారని అన్నారు. కావున ఇప్పటికైనా వీసీ మరియు ఉన్నతాధికారులు స్పందించి, రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని, అన్యాక్రాంతమైన యూనివర్సిటీ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వర్సిటీ బందుకు పిలుపునిచ్చి,తరగతులను బహిష్కరించి, పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎ,పిడిఎస్ యు, ఆర్ పిఎస్ఎఫ్ సంఘాల నాయకుల హరీష్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు భయాందోళన వద్దు





### - తహసిల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి – నంది పత్రిక :** ఈ నెల 16న జరిగే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు భయాందోళన చెందకూడదని తహసిల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ కొత్తపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి తనిఖీ చేశారు ముందుగా రికార్డులను ,వంటగదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో కలసి మాట్లాడి , ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అనేవి విద్యార్థుల జ్ఞానాన్ని అంచనా వేసే ఒక సాధనం మాత్రమేనని, భయం కాకుండా ధైర్యం, నమ్మకంతో ఉంటే విజయం సొంత అవుతుందన్నారువిద్యార్థులకు సమయపాలన ముఖ్యమని అలాగే ఆరోగ్యకరమైన ఆహారం, తగినంత విశ్రాంతి అవసరమని సూచించారు. ప్రశ్నపత్రం చూసిన వెంటనే భయపడకుండా, ముందుగా సులభమైన ప్రశ్నలు రాయాలనీ సూచించారు తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచకుండా, ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. 10 వ తరగతి "పరీక్ష అనేది జీవితంలో ఒక తొలి మెట్టు, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరే తొలి మార్గం అన్నారు. పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ,ఆందోళన పడకుండా రాసి మంచి విజయాన్ని సాధించాలని తల్లిదండ్రుల ,స్కూలు యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు

**చలివేంద్ర ఏర్పాటు** వేసవికాలం మొదలు కావడం ప్రజల దహానికి తీర్చేందుకు తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తహసిల్దార్ ఉమారాణి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో కార్యాలయానికి వచ్చే గ్రామీణ ప్రాంతాల ప్రజల దహాన్నీ తీర్చడానికి చలివేంద్ర ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు అలాగే గ్రామాల్లో, పాఠశాలలో, జనసంచారం, ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు, పెద్దన్న, అరుణ,మరియు వీఆర్వోలు పాల్గొన్నారు








## హ్యుండాయ్ వెర్నా 2026 మోడల్ వచ్చేసింది...

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్స్, తన పాప్యులర్ సెడాన్ వెర్నా యొక్క 2026 ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. సరికొత్త డిజైన్ మార్పులు, అధునాతన ఫీచర్లు, మెరుగైన భద్రతా ప్రమాణాలతో ఈ కారును అప్‌డేట్ చేశారు. దీని ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ.10.98 లక్షలుగా ఉండగా, టాప్ వేరియంట్ ధర రూ.18.25 లక్షల వరకు ఉంది. ఈ కొత్త వెర్నా మార్కెట్లో హోండా సిటీ, వోక్స్‌వ్యాగన్ వర్చుస్, స్కోడా స్లావియా వంటి సెడాన్లకు గట్టి పోటీ ఇవ్వనుంది.

ఈసారి వెర్నా సరికొత్త వేరియంట్ పేర్లతో వచ్చింది. హెచ్ఎక్స్2, హెచ్ఎక్స్4, హెచ్ఎక్స్6, హెచ్ఎక్స్6+, హెచ్ఎక్స్8, హెచ్ఎక్స్10 పేరుతో మొత్తం ఆరు వేరియంట్లలో ఇది లభ్యం కానుంది. అలాగే, క్లాసీ బ్లూ, టైటాన్ గ్రే మ్యాట్ అనే రెండు కొత్త రంగులను కూడా పరిచయం చేశారు.

ఇంజిన్ మరియు పనితీరు ఈ ఫేస్‌లిఫ్ట్ మోడల్ రెండు పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్లతో అందుబాటులో ఉంది.


# ప్రతి గ్రామంలో మహిళలకు హెచ్ పి వి గురించి అవగాహన కల్పించడం

### ఉలిందకొండ సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ




**కల్లూరు నంది పత్రిక....**ప్రతి గ్రామంలో మహిళలకు హెచ్ పి వి గురించి అవగాహన కల్పించాలని ఉలిందకొండ సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ తెలియజేశారు. డాక్టర్ ఆనందరావు గారు 14 సంవత్సరముల పూర్తి చేసుకున్న బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారించడానికి హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని చేపట్టారు, డాక్టర్ రేష్మ బాలికలకు హెచ్ పి వి టీకా వేశారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహిస్తున్న గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలి,ఈ వ్యాక్సిన్ ప్రైవేట్ లో వేయించుకున్నట్లయితే 5000 వరకు ఖర్చు అవుతుంది ఈ టీకాను వెయ్యడం మహిళలకు ఒక వరంగా భావించాలి,ప్రతి గ్రామంలో మహిళలకు హెచ్ పి వి గురించి అవగాహన కలిగించాలి అని ఉలిందకొండ సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ తెలిపారు .ఈ కార్యక్రమంలో బాలికల తల్లిదండ్రులు, సూపర్వైజర్లు,స్టాఫ్ నర్సులు ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ సూపర్వైజర్లు ఇద్దం శ్రీకాంత్, ఏం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై అవగాహన

### - ఎంపిడిఓ మేరీ , ఏపివో విమలమ్మ




**కొత్తపల్లి – నంది పత్రిక :** ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంపీడీఓ మేరి, ఏపిఓ విమలమ్మలు నూతన ఉపాధి హామీ చట్టం వీబీజీ రాంజీ చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి బస్టాండ్ లోని గాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త చట్టంలో భాగంగా వేతనాలు ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామన్నారు. 100 రోజుల పనిదినాలను 125 రోజులకు ప్రభుత్వం పెంచిందన్నారు. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన శ్రామిక కుటుంబాలను సన్మానిస్తారని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. పేరులో మార్పులు తప్ప పనుల్లో ఎటువంటి మార్పులు ఉండవని తెలిపారు. ప్రజలు వీబీజీ రాంజీ చట్టంపై అపోహలు వీడాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్, విద్యార్థులు ఉన్నారు.

# క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరి

### - వైద్యులు దీపానాగవేణి, గులాబ్షాలు



**కొత్తపల్లి – నంది పత్రిక :** బాలికలలో గర్భాశయ క్యాన్సర్, జననేంద్రీయ మెటిమలు, హెచ్ పి వి వైరస్ వల్ల కలిగే ఇతర క్యాన్సర్ల నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరి అని వైద్యులు దీపానాగవేణి, గులాబ్షాలు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 14 ఏళ్ళు పైబడి. 15 ఏళ్ళులోపు బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్పీవీ)వ్యాక్సిన్ బాలికలలో గర్భాశయ క్యాన్సర్ను, జననేంద్రీయ మొటిమలు, హెచ్పీవీ వైరస్ వల్ల కలిగే ఇతర క్యాన్సర్లను నివారిస్తుందన్నారు. బాలికలు'భవిష్యత్తులు క్యాన్సర్ భారీన పడకుండా ఈ వ్యాక్సిన్ ఎంతో దోహద పడుతుందన్నారు. బాలికలందరూ ఈ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ ప్రభావతి, సూపర్వైజర్ దేవకరుణమ్మ, ఏఎన్ఎం సరిత, ఆశ వర్కర్లు, ' తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

## ఆత్మవిశ్వాసం, సమయపాలనతో పరీక్షలను ఎదుర్కోవాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మార్చి 13(నంది పత్రిక):-** మార్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న జిల్లాలోని సుమారు 25,035 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. విద్య మనిషిని ఎక్కడైనా గౌరవనీయుడిగా నిలబెడుతుందని పేర్కొంటూ, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు అని ఆమె అన్నారు.

**సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలి** పరీక్షల ముందు మరియు పరీక్షల మధ్య ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయపాలనతో చదువుకు ప్రణాళిక రూపొందించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

**ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం** విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుని ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని కలెక్టర్ అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనా దిగులు పడకుండా పట్టుదలతో ముందుకు సాగితే విజయం సాధించగలరని సూచించారు.

**చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలి** పరీక్షల సమయంలో ప్రశ్నలను పూర్తిగా అర్థం చేసుకుని స్పష్టంగా, చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలని ఆమె సూచించారు. ఇలా రాయడం ద్వారా మూల్యాంకనం చేసే వారికి సమాధానాలు సులభంగా అర్థమై మంచి మార్కులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి** పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవడం, తగినంత నిద్ర తీసుకోవడం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉంటే పరీక్షలను మరింత సమర్థవంతంగా రాయగలరని తెలిపారు.

**జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి** జిల్లాలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆనందాన్ని కలిగించడంతో పాటు నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి.



రాజకుమారి గణియా ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విజయాన్ని కోరుతూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వవిద్యాలయాలు దేవాలయాలు విద్యార్థులకు దిక్సూచి లాంటివి







## లా కోర్సులు మరియు ప్రాధాన్యం ఉన్న కోర్సులు ఏర్పాటుకు కృషి చేస్తాం

### ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ మెంబర్ పి .వెంకటప్ప

**కర్నూలు నంది పత్రిక.....**విశ్వవిద్యాలయాలు దేవాలయాలు లాంటివని అవి విద్యార్థులకు దిక్సూచి లాగా పనిచేస్తాయని వాటి పవిత్రతను కాపాడుకొని అభివృద్ధిలోకి సాగాలని ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ మెంబర్ పి. వెంకటప్ప రాయలసీమ యూనివర్సిటీ రివ్యూ సమావేశంలో పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం రాయలసీమ యూనివర్సిటీ సెమినార్ హాల్లో రాయలసీమ యూనివర్సిటీ మరియు కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ అధికారులతో, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ఎస్టీ సంఘాల నాయకుల సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి వెంకటప్ప నిర్వహించారు ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ మాట్లాడుతూ... విశ్వవిద్యాల యాలు దేవాలయాల లాంటివని అవి విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తాయని వాటి పవిత్రతను కాపాడుకుంటూ అభివృద్ధిలోకి సాగిపోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆదేశాల మేరకు అన్ని యూనివర్సిటీలలో ఎస్టీ విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరగరాదని వారికి ఎటువంటి సమస్యలు ఉండకుండా చూసుకోవాలని నన్ను మెంబర్గా నియమించారని వారి ఆదేశాల మేరకే సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.విశ్వవిద్యాలయంలో ఎస్టీ విద్యార్థులకు ఎన్ని అడ్మిషన్లు ఇచ్చారు, ఎన్ని పీహెచ్డీలు,ఎం ఫిల్ లు ప్రధానం చేశారు, ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ వసతులు విద్యార్థుల సమస్యలు మొదలగు నవి మరియు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్,పర్మనెంట్ ఉద్యోగస్తుల ఎస్టీ వారి గురించి మరియు ఉద్యోగస్తుల సమస్యల పై రాయలసీమ యూనివర్సిటీ మరియు క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం సందర్భంగా పలువురు ఉద్యోగస్తులు తమకు సరైన జీతభత్యాలు మిగిలిన వారితో సమానంగా ఇవ్వడం లేదని,ఉద్యోగాలను పర్మినెంట్ చేయడం లేదని, కమిషన్ మెంబర్ కు తెలియజేశారు. రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సమాధానమిస్తూ ఉద్యోగస్తులకు ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు కోర్టులు ఇచ్చిన ఆదేశాల మేరకు జీతభత్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు అంబేద్కర్ విగ్రహ స్థాపనకు వేసే కమిటీల లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు లకు స్థానం కల్పించాలని , లైబ్రరీకి అంబేద్కర్ పేరు పెట్టాలని ఎం.ఈడి , బిఈడి కోర్సులు మరియు ప్రాధాన్యం ఉన్న కొత్త కోర్సులు ప్రారంభించి విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని యూనివర్సిటీలో చేసే పనులు టెండర్లు పిలిచి పారదర్శకంగా జరిపించే చర్యలు తీసుకోవాలని కమిషన్ మెంబర్ పి వెంకటప్ప ను కోరారు దానికి సమ్మతించిన మెంబర్ ఆ విధంగా చేయాలని వైస్ ఛాన్సర్ కు సూచించారు .ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ మెంబర్ ఉద్యోగుల సమస్యలకు సమాధానమిస్తూ ఉద్యోగస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా వైస్ ఛాన్సర్ పరిధిలో చేయవలసిన పరిష్కారాలు చేయవలసిందిగా కోరారు. పోస్టులు సృష్టించేదానికి యూనివర్సిటీ ఆస్తులు కాపాడుకునే చర్యలు యూనివర్సిటీకి అవసరమైన నిధులు రాబట్టడానికి రాష్ట్ర గవర్నర్ ద్వారా కృషి చేయడం జరుగుతుందని, న్యాయస్థానాల ఆదేశాలను పాటిస్తూ ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు మాట్లాడుతూ...యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వివరాలను ప్రస్తుతమున్న కోర్సులను మరియు ఇతర వివరాలను కమిషనర్ మెంబర్ కు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఉద్యోగస్తులకు అన్ని విధాల వేతనాలు ఇస్తున్నామని ఆపైన కోర్టు ఆదేశాల మేరకు వారికి వేతనాలు ఇస్తున్నామని ఎవరి పైన కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం లేదని నిబంధన మేరకే పని చేస్తున్నామని కమిషన్ మెంబర్ కు తెలియజేశారు. యూనివర్సిటీలోని పనులన్నీ టెండర్ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా చేస్తున్నామని ప్రతి విషయంలోనూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించుకుని ఆ నిర్ణయాల మేరకు చేస్తున్నామని కమిషన్ మెంబర్ కు తెలియజేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు లో మూడు కాలేజీలు కె.వి.ఆర్ సిల్వర్ జూబ్లీ మరియు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లతో క్లస్టర్ యూనివర్సిటీ పనిచేస్తున్నదని తెలియజేశారు ఇందులో పనిచేస్తున్న సిబ్బంది గురించి కమిషన్ మెంబర్ కు తెలియజేశారు.ఈ సమావేశానికి రెక్టర్ ఎన్సికే నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ లు పాల్గొన్నారు. యూనివర్సిటీ బోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది విద్యార్థులు మరియు సంఘాల నాయకులు పాల్గొని సమస్యలను మెంబర్ కు విన్నవించారు.

## పదవ తరగతి ప్రజ్ఞ వికాస విజేతలకు బహుమతులు

### - భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

**కొత్తపల్లి – నంది పత్రిక :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు కే సాయికుమార్ డి .తేజ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పది పరీక్షలపై భయాందోళన గురికాకుండా మంచి ర్యాంకులు సాధించాలన్నారు విద్యార్థులు అందరూ కూడా మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ,జీవితానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి మెట్టు అని వారు అన్నారు విద్యార్థులు భయాందోళన చెందకుండా పోటీ పరీక్షలలో ముందుండి సమాజంలో జరిగే వాటిపై పోటీపడి విజయం సాధించాలని సూచించారు అదేవిధంగా గెలుపు ఓటమి అనేది సహజం దేనికి కూడా మనం అధైర్య పడకుండదన్నారు పరీక్షల్లో సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకొని సమయపాలన పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు తల్లిదండ్రులకు , ఉపాధ్యా యులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు ప్రజ్ఞ వికాస పరీక్షలకు దాదాపు 100మంది హాజరు అయ్యారని తెలిపారు ప్రతి సంవత్సరం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రజ్ఞ వికాస మోడల్ పరీక్షలు నిర్వహించడం మంచిదని అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు తెలిపారు. మారుమూరు ప్రాంతాల నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడానికి వస్తున్నటువంటి విద్యార్థులు కూడా ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు మండలంలోని వివిధ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు దిలీప్ బన్నీ వేణు వెంకట్ మనోజ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యేను సన్మానించిన వ్యవసాయ సిబ్బంది

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 13:** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని బండి ఆత్మకూరు వ్యవసాయ సిబ్బంది సన్మానించారు. శు క్రవారం సాయంత్రం మూడవ విడత అన్నదాత సుఖీభవ పిఎఫ్ కిసాన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవాలయంలో ఒక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో పాటు గ్రామీణ వ్యవసాయ సిబ్బంది అందరూ పాల్గొని ఎమ్మెల్యేను సన్మానించి సత్కరించారు.



## తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు

### పంచాయతీ కార్యదర్శి యోగానంద

**అమరాపురం నంది పత్రిక న్యూస్ మార్చి 13:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో మరియు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఎండాకాలం నీ దృష్టిలో ఉంచుకొని అత్యధిక ఎండ ఉండటం వల్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి ప్రయాణికులకు ప్రజలకు దాహార్తిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఆవరణంలోనూ మరియు మరియు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి యోగానంద పంచాయతీ కార్యాలయ సిబ్బంది టెంకాయ గర్లతో పచ్చని తోరణాన్ని ఏర్పాటు చేసి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొని ,నాలుగు కుండలను ఏర్పాటు చేసి మంచి నీళ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజలు పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

### - ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ

**కొత్తపల్లి – నంది పత్రిక :** వేసవికాలం మొదల కావడంతో విద్యార్థుల దాహాన్ని తీర్చడానికి చల్లని మజ్జిగనీ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పంపిణీ చేశారు శు క్రవారం శివపురం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ 90 మంది విద్యార్థులకు చల్లని మజ్జిగ పంపిణీని శుక్రవారం నుంచి పది రోజుల వరకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేస్తానని అన్నారు విద్యార్థులందరూ మజ్జిగ పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు మిగతా రోజుల్లో ఇంకా గ్రామంలోని దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు గాని ఎవరైనా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహాయం చేయగలరని అన్నారు కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఎంపీ మద్దిలేటి. పాల్గొన్నారు.



## ప్రతిరోజు మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు నంది పత్రిక....** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, ఇకపై దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రతిరోజు ఆస్తుల జప్తు ప్రక్రియ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగ సిబ్బంది, అడ్మిన్లతో నిర్వహించిన సమావేశంలో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష చేపట్టారు. ఆర్ఐలు, సచివాలయాల వారీగా వసూళ్ల పురోగతిపై సమీక్షించి, లక్ష్యాలను త్వరితగతిన సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టాప్లో ఉన్న మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని, ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు, పాల్గొన్నారు.



## మొల్లమాంబ సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధి కి మరియు సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడింది:

### జిల్లా రెవెన్యూ అధికారి

**వైఎస్సార్ కడప బ్యూరో చీఫ్,మార్చి 13: నంది పత్రిక** మొల్లమాంబ గారి సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధి కి మరియు సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు తెలిపారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప కలెక్టర్ కార్యాలయం లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు హాల్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.



**ఈ కార్యక్రమంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా..** డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ... కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రి అని తెలిపారు.ఆమె రచనా శైలి సరళమైనది,రమణీయమైనది గా ఉండటంతో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండదన్నారు.ఎందరో కవులు శ్రీరాముని చరిత్రను వివిధ విధాలుగా రచించినప్పటికీ,సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు వాడుక భాషలో "మొల్ల రామాయణం"ను రచించడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు.మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిందన్నారు.

**కవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.** ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాలు మరియు సాహిత్య కృషి గురించి సంక్షిప్తంగా వివరించడంతో పాటు, సమాజానికి ఆమె అందించిన ప్రేరణాత్మక సందేశాలను ప్రస్తావించారు. మొల్లమాంబ గారి సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధికి మరియు సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది,కుల సంఘాల నాయకులు మరియు కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పది పరీక్షలలో భయం వీడండి... హెచ్ఎం జీవయ్య



**ఆళ్లగడ్డ (చాగలమర్రి )ప్రతినిధి మార్చి 13 నంది పత్రిక** పదవ తరగతి పరీక్షలు భయపడకుండా రాయాలని హెచ్ఎం జీవయ్య విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా అట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాగలమర్రి లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వాసవి విద్యా సమాజము ఆధ్వర్యంలో పరీక్షలకు అట్టలను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. అందరూ కూడా చక్కగా పబ్లిక్ పరీక్షలను ఒత్తిడికి గురి కాకుండా ఇచ్చిన ప్రశ్నపత్రాలను చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యను కొనసాగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కళాశాల కరస్పాండెంట్ రమణ గుప్తా, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బి. రఘురాం, డిగ్రీ కళాశాల సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి, తుమ్మంద్రు విద్యాసాగర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అల్లు సినిమాస్ కట్టడానికి రెండు కారణాలున్నాయి: అల్లు అరవింద్

హైదరాబాద్లోని కోకాపేటలో సినీ ప్రియులకు ఒక అద్భుతమైన వినోద ప్రపంచం అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 'అల్లు సినిమాస్' ఘనంగా ప్రారంభమయింది. మరోవైపు, మీడియా ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్లో ఈ థియేటర్ లోని అత్యాధునిక సాంకేతికతను ప్రదర్శించారు. ముఖ్యంగా ఇందులోని డాల్బీ విజన్, సౌండ్ సిస్టమ్ పనితీరును చూపించేందుకు 'పుష్ప–2', 'ఆర్ఆర్ఆర్' సన్నివేశాలతో పాటు, 'వారణాసి', హిందీ 'రామాయణ్' 3డీ ట్రైలర్లను ప్రదర్శించారు.

# గృహ అవసరాల (డొమెస్టిక్)గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరత గురించి ఎటువంటి అపోహలు వద్దు





## వినియోగదారుల రక్షణ చట్టం గురించి జిల్లా అంతటా అవగాహన కల్పించడంతో పాటు సమర్థవంతంగా అమలు చేయాలి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, నంది పత్రిక.....గృహ అవసరాల(డొమెస్టిక్) గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరత గురించి ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ కొరత గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సరిపడా స్టాక్ అందుబాటులో ఉందన్నారు. ప్లాంట్లలో సాధారణంగా 3 నుండి 6 రోజులకు సరిపడా స్టాక్ నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం వాణిజ్య సంస్థలకు సంబంధించి కొన్ని నిబంధనలు మరియు రేషనింగ్ విధానాలను అమలు చేస్తోందనీ, దీనివల్ల గృహ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు జైళ్ల వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో లేదా జిల్లాలో ఎల్‌పీజీ కొరత లేదన్నారు. అనవసరంగా భయపడి స్టాక్ పెంచుకోవద్దని, అలా చేయడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మరియు భవిష్యత్తులో కూడా గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతుందన్నారు.వినియోగదారుల రక్షణ చట్టం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పౌరులకు, విద్యార్థులకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక మార్కెట్‌లలో విక్రయించే వస్తువుల నాణ్యతను పర్యవేక్షించే బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. ఆహార నాణ్యత విషయంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. చిన్న చిన్న ప్యాకెట్లలో దొరికే వస్తువుల నాణ్యతను, హోటళ్లలో లూజ్ గా విక్రయించే ఆహార పదార్థాల విషయంలో తనిఖీలు చేయాలన్నారు. గత ఒక నెలలో ఈ విషయంలో మంచి పురోగతి కనిపించిందని, అయితే తనిఖీలను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ప్యాక్ చేసిన ఐటమ్స్ మాత్రమే కాకుండా బిర్యానీ, ఇడ్లీ తదితర వాటిలో వాడే పదార్థాలు మరియు వాటి నాణ్యతను కూడా తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఇలాంటి చర్యల గురించి వార్తాపత్రికలు మరియు మీడియాలో ప్రచారం జరిగినప్పుడు, మిగిలిన వ్యాపారులలో కూడా మార్పు వస్తుందన్నారు. ఆహార భద్రత విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కమర్షియల్ సంస్థలలో గృహ అవసరాలకు ఉపయోగించే న్గా+ సిలిండర్లను ఎక్కువగా వాడుతున్నట్లు గమనించామన్నారు. గత వారంలో దీనిపై చర్యలు తీసుకుని, కమర్షియల్ సంస్థల నుండి దాదాపు 300 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామున్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రస్తుతం కొన్ని స్కూళ్లలో మాత్రమే కన్స్యూమర్ క్లబ్ లు యాక్టివ్‌గా ఉన్నాయని, అన్ని పాఠశాలల్లో కన్స్యూమర్ క్లబ్ లు యాక్టివ్‌గా ఉండాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వం ఇప్పటికే అనేక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అది అంత ప్రభావవంతంగా అమలు కావడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఒక క్రమ పద్ధతిలో తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.మునిసిపాలిటీలు లేదా పంచాయతీలు నీటిని సరఫరా చేస్తున్నప్పుడు ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్ విభాగం అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టళ్లలోని నీటి సరఫరా వ్యవస్థలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా వేసవి మరియు వర్షాకాలంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఆ సమయాల్లో తనిఖీలు మరింత తరచుగా జరగాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలు కేంద్రీకృత నీటి శుద్ధి ప్లాంట్లపై ప్రత్యేక దృష్టి సారించి, పట్టణ ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందేలా చూడాలన్నారు. మెట్రాలజీ విభాగం వారు పెట్రోలియం ఉత్పత్తుల నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. కిరాణా దుకాణాల్లో అమ్మే వస్తువుల తూనికలను మున్సిపల్ అధికారులతో కలిసి ఉమ్మడిగా తనిఖీ చేయాలన్నారు. వ్యాపారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక దాడులు నిర్వహించాలని, అప్పుడే నిజమైన ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధంపై మరియు తూనికలపై ఒకే రోజున తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.రైతు బజార్లు మరియు మార్కెట్ యార్డుల వంటి రద్దీ ప్రాంతాల్లో వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా తరచుగా తనిఖీలు నిర్వహించాలన్నారు.సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీవో భరత్ చవాన్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ భాస్కర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాముడు, కర్నూల్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కర్నూలు జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శివ మోహన్ రెడ్డి, డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెహబూబ్ ఖాన్, ఆదోని డివిజన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఈసా భాష, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సమీక్ష సమావేశం.. ఎంపీడీవో తాహిర్ హుస్సేన్

ఆళ్లగడ్డ (చాగలమర్రి), ప్రతినిధి మార్చి 13 నంది పత్రిక ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మౌఖిక ఆదేశాల మేరకు శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు చాగలమరి ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ చాగలమర్రి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 19 గ్రామ పంచాయతీలలోని కార్యదర్శులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు, 17 సచివాలయ సిబ్బందికి, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు సిబ్బంది, మండల శాఖ వివిధ అధికారులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమావేశమై చర్చించనున్నారు. తమ శాఖ నివేదికలతో సంబంధిత అధికారులు తప్పక హాజరుకావాలని సర్క్యులర్ ద్వారా తెలియజేశారు.

# వేసవి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలేవీ?

## కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష



కర్నూలు నంది పత్రిక.... కర్నూలు నగరంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నగరానికి తాగునీరు అందించే పంపిణీ వ్యవస్థను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, మునగాలపాడు నీటి శుద్ధి కేంద్రం, సుంకేసుల జలాశయం, గాజులదిన్నె రిజర్వాయర్ ప్రాజెక్టులను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. నీటి లభ్యత, వేసవి తాగునీటి సరఫరా ప్రణాళికలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. నగరానికి సగటున 100 ఎంఎల్‌డీ తాగునీరు అవసరమవుతుందని తెలిపారు. నగరానికి నీరు అందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 0.5 టీఎంసీ కాగా ప్రస్తుతం 0.1 టీఎంసీ మాత్రమే నిల్వ ఉన్నదని, అది గరిష్టంగా మరో 15 రోజులకు మాత్రమే సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్లుగా సుంకేసుల నుంచి ఎస్ఎస్ ట్యాంకు వరకు పైప్‌లైన్ నిర్మాణం పూర్తికాక జాప్యం జరుగుతోందని అన్నారు. తుంగభద్ర డ్యాంలో 4 టీఎంసీల నీటి కోట ఉన్నప్పటికీ ప్రస్తుతం డ్యాం గేట్ల మరమ్మత్తుల కారణంగా నీటి విడుదలపై అనిశ్చితి నెలకొన్నదని తెలిపారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పక్కన కార్పొరేషన్‌కు చెందిన ఖాళీగా ఉన్న 135 ఎకరాల్లో మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించి కనీసం ఆరు నెలలకు సరిపడా తాగునీటిని నిల్వ ఉంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కేపియస్ సభ్యులు హరినాథ్, రామాంజనేయులు, ధర్మరాజు, భార్గవ్, ప్రేమ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో విద్యార్థుల మేధో మథనం ఘనంగా 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్'..

## చిన్నారుల ప్రదర్శనలకు తల్లిదండ్రులు ముగ్ధులు



కర్నూలు నంది పత్రిక...... స్థానిక ఏ.క్యాంప్ నారాయణ (సి.బి) పాఠశాల వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' (విద్యార్థుల నేతృత్వంలోని సమావేశాలు) శుక్రవారం ముగిశాయి. మార్చి 12, 13 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు తమలోని అద్భుత సృజనాత్మకతను, విజ్ఞానాన్ని ప్రదర్శించి అతిథులను అబ్బురపరిచారు.

**ఆత్మవిశ్వాసమే పునాది:** ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఈ కాన్ఫరెన్స్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వేదికలపై భయం లేకుండా ప్రసంగించేందుకు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో జరిగే ఇలాంటి చర్చలు ఎంతో దోహదపడతాయని, తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**సృజనాత్మకతకు అద్దం పట్టిన ప్రదర్శనలు:** చిన్నారులు తమకు నచ్చిన అంశాలను ఎంచుకుని, వాటిని ఎంతో వినూత్నంగా, ఆకర్షణీయమైన రీతిలో వివరించారు. ఈ ప్రదర్శనలు చూసి అతిథులు, తల్లిదండ్రులు ఆశ్చర్యపోయారు. కిడ్స్ కోఆర్డినేటర్ బైబా మేడమ్, వైస్ ప్రిన్సిపల్ సోబియా మేడమ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నైపుణ్యాలను కొనియాడారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలు విశ్లేషణాత్మకంగా ఆలోచించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధికారులు తోడ్పడాలి

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప

కర్నూలు నంది పత్రిక ......గిరిజనుల హక్కుల పరిరక్షణ, తప్పుడు ఎస్టి సర్టిఫికేట్లపై విచారణ విద్య, సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులకు సూచనలు చేసిన ఎస్టి కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప శుక్రవారం మధ్యాహ్నం కర్నూల్ స్టేట్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు మరియు డివిజన్ అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి వెంకటప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా మెంబర్ పి.వెంకటప్ప మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లాలోని గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు అందే చర్యలు జిల్లా అధికారులు తీసుకోవాలని వాటిని ఎస్టీ కమిషన్ మెంబర్గా పర్యవేక్షించమని నన్ను నియమించడం జరిగిందని కావున జిల్లాలోని అధికారులు గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లా లో గిరిజనుల హక్కుల పరిరక్షణ, తప్పుడు ఎస్టీ సర్టిఫికేట్ల జారీపై విచారణ, అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ఎస్టీ సర్టిఫికేట్లు పొందినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో డీఎంసీ సభ్యులు, ఎస్ ఎస్‌ఏ పి ఓ మరియు డీటిడబ్ల్యూఓ కలిసి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కర్నూలు రైతు బజార్లో ఎస్టీలకు కూడా వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ఎస్టేట్ ఆఫీసర్లను కోరారు.అటవీ ప్రాంతాల్లో, ముఖ్యంగా రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల సమస్యలను పరిగణలోకి తీసుకుని అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్ హై టెన్షన్ లైన్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ స్థానిక గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఓటీఆర్ఐ పరిధిలో ఉన్న పాఠశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో ఎస్సీఎస్సీ (రాజు) పరీక్షల్లో 98.90 శాతం ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 560 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారికి అవసరమైన విద్యా సదుపాయాలు, మార్గదర్శక కార్యక్రమాలు అందించామని తెలిపారు. విద్యార్థులకు 1062 జతల ఎస్.యూ. డ్రెస్‌లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు రూ.72 లక్షలను కలెక్టివ్ ఫండ్‌గా సమీకరించి విద్యార్థుల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలో నీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మద్దికేర, తుగ్గలి, కర్నూలు రూరల్ ప్రాంతాల్లో స్మశానాలు, తాగునీరు, రోడ్డు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఎస్టీ వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ఎస్ టి రైతులకు 100 శాతం సబ్సిడీపై అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అలాగే సీడ్ క్యాంప్ కార్యక్రమం ద్వారా 20 మంది అభ్యర్థులను ఎంపిక



చేసి వారికి సుమారు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్డీఓ ద్వారా భూమి మరియు గృహ స్థలాలకు సంబంధించిన అంశాలు, ముఖ్యంగా ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో సివిల్ హక్కుల దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులు సూచించారు.ఈ. సమావేశానికి కర్నూలు ఆర్డీఓ సందీప్ , జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి , ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దీప్తి , పశు సంవర్ధక శాఖ ఏడి హేమంత్ కుమార్ , ఐసీడీఎస్ పి.డి విజయ , డీటీసీ శాంత కుమారి , డీటిడబ్ల్యూఓ సురేష్ మరియు ఫిషరీస్, ట్రేజరీ, శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కర్నూలు నంది పత్రిక..... ప్రముఖుల పై సోషల్ మీడియా వేదికల్లో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేయడం చట్ట విరుద్ధమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్లయితే గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని కర్నూలు ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా లో ఎటువంటి సమాచారం అయినా నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే షేర్ చేయాలి.అసత్య ప్రచారాలు , ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం చట్టపరంగా శిక్షార్హం.ఇతరుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే పోస్టులు, కామెంట్లు చేయకూడదు.సామాజిక విభేదాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదు.అనుమానాస్పద లేదా అనుచిత పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వాలి. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కోరారు.

# ఎమ్మెల్యే బుడ్డాను సన్మానించిన బిజ్జం

బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 13 : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని నంద్యాల జిల్లా బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి సన్మానించారు. బండి ఆత్మకూరులో మూడో విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని విజయం సిబ్బందితోపాటు బిజెపి కార్యకర్తలు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం మాట్లాడుతూ కేంద్రంలోమోడీ నాయకత్వంలో రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తుందని కొనియాడారు. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రగతికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకొని పనిచేస్తున్న విధానాన్ని బిజ్జం ప్రశంసించారు.



## రంజాన్ ఉపవాసంలో పాల్గొన్న శీలంశెట్టి లక్ష్మయ్య జనసేన ఆరంభ సభను సేవా కార్యక్రమాలతో నిర్వహించాలి



**పోరుమామిళ్ల, మార్చి 13(నంది పత్రిక ):** పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య కువైట్ దేశంలోని కైతాన్ ప్రాంతంలో పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా రెండవ రోజు ఉపవాసంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం, సేవా భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. అదే భావంతో జనసేన పార్టీ కార్యక్రమాలు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని అన్నారు. అలాగే జనసేన పార్టీ 13వ ఆరంభ సభను ఈ సంవత్సరం అధికారికంగా పార్టీ కార్యాలయాల్లో నిర్వహించడం లేదని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఆరంభ సభను నిర్వహించాలని చెప్పారు. ఆరంభ సభ సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ సేవా సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి జనసేన నాయకుడు ముందుకు రావాలని శీలంశెట్టి లక్ష్మయ్య పిలుపునిచ్చారు.

## బేతంచెర్ల బిజెపి ఆధ్వర్యంలో ఆతుకూరి మొల్ల మాంబ వారి జయంతి వేడుకలు.

**బేతంచెర్ల మార్చి 13 ( నంది పత్రిక ).** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, బేతంచెర్ల మండలం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వి. మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, మండల నాయకుడు ఉపేంద్ర, అనిల్ కుమార్, సుబ్బారెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దంలో తొలి మహిళా రచయిత్రిగా మొల్ల మాంబ పేరుగాంచారు. సంస్కృత రామాయణాన్ని తెలుగులో అనువదించి, ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతల పొందిన తొలి మహిళా రచయిత్రిగా వీరు పేరుపొందారు. మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తూ, ఈ దేశ మహిళలకు ఆదర్శంగా నిలిచారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు మహిళా సాధికారలతో దేశ అభివృద్ధిలో, తమ వంతుగా చేయూత నివ్వాలని ఈ సందర్భంగా నాయకులు,సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి బచ్చు లక్ష్మీనారాయణ, సుధాకర్, శేషు, ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామాంజనేయులు, యువ మోర్చా వసంత్ కుమార్, నాయకులు సుబ్బారెడ్డి, నాయకులు,కార్యకర్తలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనిమొల్ల మాంబ చిత్ర ఫటానికి పూల మాలవేసి పుష్పాంజలి ఘటించారు.



## హరిత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం: ఎంఈఓ మహమ్మద్ షఫీ, నిర్మల




**కాశినాయన, మార్చి 13 (నంది పత్రిక ):** ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాశినాయన మండలంలోని వంకమర్రి ఉన్నత పాఠశాలలో "యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం రవీంద్రబాబు సమక్షంలో యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కాశినాయన, కలసపాడు మండలాల్లో నిర్వహించిన "మై వాయిస్" స్కూల్ లెవెల్ పోటీల్లో విజేతలైన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ మహమ్మద్ షఫీ, నిర్మల మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం నిద్రలేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతి అంశంలో సైన్స్ దాగి ఉందని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా కొత్త విషయాలను తెలుసుకోవడానికి దృఢ సంకల్పంతో చదువులో ముందుకు సాగి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తమ ఆలోచన శక్తిని ఉపయోగించి తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి వాటిని వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం రవీంద్రబాబు బహుమతులను అందజేశారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల నాటకం కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు చెట్లను దత్తతగా ఇచ్చారు. యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం విజయవంతం కావడానికి కాశినాయన మండలం ఎంఈఓ మహమ్మద్ షఫీ, నిర్మల, కలసపాడు మండల ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎం రవీంద్రబాబు కృషి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇది రైతు ప్రభుత్వం.. రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం





### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరుఖ్

**నంద్యాల రూరల్, మార్చి13(నంది పత్రిక):-** ఇది రైతుల ప్రభుత్వం. ఈ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం బిల్లాపురం గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పియాన్ కి సన్ ( రైతన్న మీకోసం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతులను ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకుంటున్నారని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని, రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంలో భాగంగా మూడో విడత ద్వారా 2,06,052 మంది రైతులకు రూ. 119.91 కోట్లు, పీఎం కిసాన్ ద్వారా ఇప్పటివరకు రూ. 409.2 కోట్ల లబ్ధి చేకూరింది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పంట పొలాలను పరిశీలించడంతోపాటు స్టాల్స్ లలో ఏర్పాటు చేసిన పురుగుల మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హరిబాబు, ఎంపీపీ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ సుబ్బయ్య, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### గత రెండున్నర నెలల్లో 1,666 కేసులు నమోదు ...

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు నంది పత్రిక......** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపి ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీసులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు పాటించకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలు జనవరి నెలలో 806 కేసులు

ఫిబ్రవరి నెలలో 573 కేసులు మార్చి (12వ తేదీ వరకు) 287 కేసులు

మొత్తం రెండున్నర నెలల్లో నమోదైన కేసులు : 1,666 కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకండి. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు

సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు.

## శక్తి టీం బృందాలచే అవగాహన స్కూల్ విద్యార్థులకు



**నంది పత్రిక గడివేముల** గడివేముల మండలం కరిమద్దెల ఉన్నత పాఠశాల నందు శక్తి టీం బృందాలచే అవగాహన కార్యాక్రమం ఏర్పాటు..... నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ స్కూల్లలో మరియు కాలేజీలలో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్న లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ.పీ.స్ లి గారి ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ.ఎస్. పి ఎం.జావళి ఐ.పీ.ఎస్ గారి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది గడివేముల మండలం కరిమద్దెల గ్రామం నందు గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా తెలియజేయడంతో పాటు మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్టేషన్ చేసుకునేలా చూడాలన్నాను. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలి తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు.బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

## అన్నదాతలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం వీక్షించిన రైతులు



**వెలుగోడు, మార్చి 13 నంది పత్రిక:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా ముఖ్యమంత్రి రైతు భరోసా పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. వెలుగోడు మండల రైతులు ఆసక్తిగా వీక్షించారు.వెలుగోడు మండలంలో మొత్తం 5,827 మంది రైతులకు రూ.3 కోట్లు 38 లక్షలు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా విడుదలైనట్లు వ్యవసాయ అధికారిణి స్వాతి తెలియజేశారు. ఈ సందర్భంగా వెలుగోడు రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి, వ్యవసాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణ రెడ్డి , వెలుగోడు మండల టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ కలాం , వెలుగోడు పీఏసీఎస్ . చైర్మన్ శంకర్ రెడ్డి , అబ్దుల్లాపురం రఘుస్వామి రెడ్డి , అలాగే పట్టణ ప్రముఖులు, మరియు రైతులు ఉన్నారు.

## రుద్రవరంలో ఘనంగా లేగదూడల ప్రదర్శన





**రుద్రవరం ప్రతినిధి మార్చి 13 (నంది పత్రిక)** మండల కేంద్రంలో గల పశువైద్యశాలలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' కింద లేగదూడల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణ అధికారి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కృత్రిమ గర్భధారణ పద్ధతుల ద్వారా మేలుజాతి దూడలను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా లింగ నిర్ధారక వీర్యం వాడకం ద్వారా మేలుజాతి ఆడ దూడలను పొందవచ్చని, ఈతకు ఈతకు మధ్య దూరం తగ్గించడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వివరించారు. ఈ ప్రదర్శనలో సుమారు 40 ఆకర్షణీయమైన లేగదూడలు పాల్గొనగా, వాటి పోషణలో మెలకువలు పాటించిన రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కాల్షియం టానిక్ బాటిళ్లు మరియు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.డి. డి.వి. రమణయ్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ చంద్రమోహన్, ఆలమూరు పశువైద్యాధికారి నాగ ప్రసన్న, నాయకులు అల్లాడి శేఖర్, ఏహెచ్ఏలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని ఖండించండి : సిపిఎం

**కొత్తపల్లి – నంది పత్రిక :** సామ్రాజ్యవాద అహంకారం తో అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు శుక్రవారం సింగరాజు పల్లె గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సంజీవ రాయుడు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఫిబ్రవరి 28న ఇరాన్ పై దాడి చేసి ఆ దేశ సుప్రీం లీడర్ కమేని ని హత్య చేసి సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధాన్ని ప్రారంభించింది అన్నారు మధ్య ప్రాచ్యం లోని ఇరాన్ చుట్టుపక్కల దేశాలలో అమెరికా సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకొని ఇజ్రాయిల్ లోని పాఠశాలలు ఆసుపత్రుల పైన దాడులు చేస్తుంది ఈ దాడుల్లో చిన్నపిల్లలు మహిళలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలు ఆయిల్ గ్యాస్ సరఫరా ఆగిపోయి ఆర్థికంగా దెబ్బతింటున్నాయి నరేంద్ర మోడీ ప్రభుత్వం దాన్ని చూపి ఎల్పిజి సిలిండర్ పైన 50 రూపాయలు కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపిందన్నారు యుద్ధం వల్ల అన్ని దేశాల్లో ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది యుద్ధంలో విజేతలు ఎవరు ఉండరు అందరూ పరాధితులే అవుతారని అందుకనే వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించాలని ఎందుకు అన్ని దేశాలు అమెరికా ఇజ్రాయిల్ పై ఒత్తిడి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ సంజీవరాయుడు ఎన్ దాసు పి ఏసన్న కే దినేష్ తదితరులు పాల్గొన్నారు



# పట్టభద్రులు సమాజాభివృద్ధి,దేశ నిర్మాణం లో కీలక పాత్ర పోషించాలి







**ఛాన్సలర్ మరియు .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**
**ఘనంగా యోగి వేమన విశ్వవిద్యాలయం 11,12,13,14 వ స్నాతకోత్సవ వేడుకలు**
**176 మంది ప్రతిభా వంతులకు బంగారు పతకాలు**
**70 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు ప్రదానం**
**ఏరో స్పేస్ శాస్త్రవేత్త మరియు సలహాదారు డా.కోటా హరినారాయణ, సైంటిస్ట్ మరియు లీడర్ డా. శేఖర్ సి.మండేలకు గౌరవ డాక్టరేట్ ల ప్రదానం**
**పట్టాలందుకొనేందుకు తరలి వచ్చిన విద్యార్థులు**

**వైయస్సార్ కడప, బ్యూరో చీఫ్ మార్చి 13 :** పట్టభద్రులు సమాజాభివృద్ధి, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని.ఛాన్సలర్ మరియుఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి బైపాస్ రోడ్డు లోని పాలెం పల్లె దగ్గర ఉన్న డి ఎస్ ఆర్ పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు యోగి వేమన యూనివర్సిటీ 11,12,13,14 వ స్నాతకోత్సవం వేడుకల్లో గౌ. ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఏరో స్పేస్ ప్రముఖ శాస్త్రవేత్త డా. కోట హరినారాయణ,హోనరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా.శేఖర్ సి. మాండే గారు హాజరు కాగా యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.బెల్లం కొండ రాజశేఖర్,యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ పద్మ ,ప్రొఫెసర్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.ముందుగా ఏరో స్పేస్ శాస్త్రవేత్త మరియు సలహాదారు డా.కోటా హరినారాయణ,సైంటిస్ట్ మరియు లీడర్ డా. శేఖర్ సి.మండేలకు యోగివేమన విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ లను గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు.అనంతరం వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ చూపిన 176 మంది విద్యార్థులకు గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బంగారు పతకాలు అందజేశారు.70 మంది విద్యార్థులకు డాక్టరేట్ ల ప్రదానం చేశారు.2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో గ్రాడ్యుయేట్స్, పీజీ గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్న 1,194 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం జరిగింది.మరో 11,664 మంది డిగ్రీ విద్యార్థులు కాన్వకేషన్ ద్వారా వారి డిగ్రీలకు అర్హత పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.... కడప జిల్లా గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని తెలిపారు. ప్రముఖ తత్వవేత్తలు, కవులు,మేధావులు మరియు స్వాతంత్ర్య సమరయోధుల పుట్టినిల్లు అయిన ఈ జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేవుని కడప, పెద్ద దర్గా మరియు సెయింట్ మేరీస్ కేథడ్రల్ వంటి పవిత్ర క్షేత్రాలు మత సామరస్యతలో ఈ ప్రాంత ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.ప్రఖ్యాత కవి, తత్వవేత్త మరియు సామాజిక సంస్కర్త యోగి వేమన పేరుతో స్థాపించబడిన యోగివేమనవిశ్వ విద్యాలయం విద్యా అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఉన్నత విద్యా రంగంలో ఇటీవల అనేక మార్పులు చోటు చేసు కున్నాయని,జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపీ–2020) విద్యా వ్యవస్థలో సంస్కరణలకు దారితీసిందని చెప్పారు. విద్యార్థులను మరింత నైపుణ్యాలతో,సృజనాత్మకత తో మరియు పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం ఈ విధాన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఉన్నత విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు.ఉన్నత విద్య కోసం ₹1,39,289.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా, అందులో ₹5,727.22 కోట్లను ఉన్నత విద్యాభివృద్ధి కి వినియోగించనున్నట్లు చెప్పారు.మానవ మూలధనం,డిజిటల్ లెర్నింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి వంటి ముఖ్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వ బడిందని తెలిపారు. భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలు మరియు ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ మానవాళి అభివృద్ధి,సమగ్ర వృద్ధి మరియు భూమి సంరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపు నిచ్చిందన్నారు.కృత్రిమ మేధస్సు అభివృద్ధి జీవితం లోని అనేక రంగాల్లో మార్పులకు దారి తీస్తుందని, అయితే మానవ విలువలు మరియు అనుభూతి కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు.గత రెండు దశాబ్దాలు గా యోగి వేమన విశ్వవిద్యాలయం సాధించిన పురోగతి ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. సమాజం మరియు పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్య ప్రణాళికలు మరియు బోధనా విధానాలను నవీకరిస్తూ విద్యార్థులకు జ్ఞానం మాత్రమే కాకుండా దానిని సమాజ ప్రయోజనాలకు ఉపయోగించే సామర్థ్యాన్ని కల్పించాలని విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భం గా పతకాలు మరియు డిగ్రీలు అందుకున్న విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక అభి నందనలు తెలియజేశారు. పట్టభద్రులు తమ జీవితంలో ఎంచుకున్న రంగాల్లో నిబద్ధతతో,కష్టపడి పనిచేస్తూ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.మీరు పొందిన డిగ్రీల నిజమైన విలువ మీరు మంచి మనుషులుగా,జ్ఞాన వంతమైన పౌరులుగా ఎదిగినప్పుడు మాత్రమే ఉంటుందని తెలిపారు. కవి యోగి వేమన చెప్పినట్లుగా కృషి మరియు సాధన ద్వారానే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోనరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా. కోట హరి నారాయణ మరియు డా. శేఖర్ సి.మాండే కి ఆయన అభినందనలు తెలిపారు.అలాగే వివిధ కోర్సుల్లో బంగారు పతకాలు మరియు డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ బెల్లం కొండ రాజశేఖర్ కాన్వగేషన్ పొందిన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ వివిధ శాఖల ప్రొఫెసర్లు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.









## ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు - వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**నంద్యాల బ్యూరో, మార్చి 13(నంది పత్రిక):–** నంద్యాల జిల్లాలోని గ్యాస్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా, ఆయిల్ కంపెనీల నుండి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60/– మరియు కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115/– పెంపు జరిగినట్లు తెలియజేయబడిందని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అవసరానికి మించిన అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే, గృహ వినియోగం కోసం కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్స్, టిఫిన్ సెంటర్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు విక్రయించినట్లు తెలిసిన పక్షంలో, సంబంధిత వినియోగదారుల గ్యాస్ సబ్సిడీ నిలిపివేయడమే కాకుండా వారి గ్యాస్ కనెక్షన్ రద్దు చేయుటకు తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇక ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులు కూడా రద్దు చేయబడతాయని తెలిపారు. అదేవిధంగా, గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు బిల్లులో పేర్కొన్న మొత్తానికి మించి డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు చెల్లింపులు చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డెలివరీ సిబ్బంది వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో ఉన్న మొత్తానికి మించి డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సంబంధిత పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారు, మండల తహశీల్దారు, జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫిర్యాదు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పదవ తరగతి పరీక్షలకు రుద్రవరం మండలంలో సర్వం సిద్ధం: ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి



**రుద్రవరం ప్రతినిధి మార్చి 13 (నంది పత్రిక):** మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటస్వామి రెడ్డి వెల్లడించారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పరీక్ష పత్రాలను ముందస్తుగానే స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. మండలంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల మరియు నరసాపురం సెయింట్ థామస్ మార్తోమా పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామని, మొత్తం 432 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కేంద్రాలలో బెంచీలు, విద్యుత్, తాగునీటి వసతులతో పాటు అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉం టుందని, విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందే కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**మద్రిపాడు మార్చి 13నంది పత్రిక :** చుంచులూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు గ్రామానికి చెందిన దువ్వూరు సురేష్ కుమార్ పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.అనంతరం సరస్వతి పూజ సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే తలంపుతో సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా విద్యార్థులకు దాతల చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని,అలాగే దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు మాజీ సర్పంచ్ దువ్వూరు జయదేవ్,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య,ఇరుకుమాటి మురళీధర్ రావు,వేమన విజయరాఘవులు,వేమన చెంచు నారాయణ,తంగేడుపల్లి సుబ్బయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి ఒంటి పూట బడులు...

**నంద్యాల బ్యూరో, మార్చి13(నంది పత్రిక):–** ఈ నెల 16 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలలకు ఈ నెల 16 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఉదయం 7.45 గంటల నుండి –12.30 గంటల వరకు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి జిల్లా లోని అన్ని ప్రభుత్వ ‘ ప్రైవేటు యాజమాన్యములలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించాలన్నారు.10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న పాఠశాలలయందు మ.1–00 గం. నుండి సా.5–30 వరకు నిర్వహించాలన్నారు.ఈ పాఠశాలలలో మ.1–00 గం. లకు మధ్యాహ్న భోజనం నిర్వహించి, తరగతులు ప్రారంభించాలన్నారు.కావున జిల్లా లోని ఉప విద్యాశాఖాధికారులు మండల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండ ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లను చేసుకొనేటట్లు నిర్ధారించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది: మంత్రి నారాయణ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు.

## ఆర్సీఎం శ్మశానవాటిక స్థలం పరిశీలన



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ షెడ్ రోడ్డులో ఉన్న ఆరోగ్య మాత పుణ్యక్షేత్రానికి (ఆర్సీఎం చర్చి) సంబంధించిన స్మశాన వాటికను మునిసిపల్, రైల్వే అధికారులు శుక్రవారం పరిశీలించారు. రెండు వారాల క్రితం ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం, నూనెపల్లి ఆర్సీఎం చర్చికి సంబంధించిన స్మశాన వాటిక స్థలం సమస్యపై సంఘ పెద్దలు రెండవ తేదీన స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి నివేదిక ఇవ్వాలంటూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు గూడ్స్ షెడ్ రోడ్డులో నాగుల కట్ట సమీపంలో ఆర్.సి.యం చర్చి సంఘం వినియోగించుకుంటున్న స్మశాన వాటికను టౌన్ ప్లానింగ్ అధికారులు, రైల్వే అధికారులు, ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కె. దేవస్య జోసెఫ్ లు సంఘ పెద్దలతో కలిసి పరిశీలించారు. సమస్యపై చర్చి పరిధిలోని ఆయా సంఘాల ఉపదేశులు బాలస్వామి, రవి, జోజిలతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకుడు రవి, మహిళా సంఘం నాయకురాలు నందిని, సంఘ పెద్దలు మార్కు, అంబయ్య, ఓబులేసు, సంఘస్తులు కలిసి సంబంధిత అధికారులకు వివరించారు. స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలని వారు అధికారులు కోరారు.

## హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు: దేవ్‌జీ

మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి) లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఆయుధాలను వదిలేసి ఆయన జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ఆయన ఈరోజు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిడ్మా లొంగిపోతానని చెప్పినప్పుడు తాము వారించామని, అయితే పోలీసుల ట్రాప్‌లో పడి ఆయన ప్రాణాలు కోల్పోయారని దేవ్‌జీ అన్నారు. హిడ్మాది వంద శాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఆయనను చిత్రహింసలకు గురిచేసి చంపేశారని ఆయన ఆరోపించారు. ‘ఆపరేషన్ కగార్‘ సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతిఘటన అనివార్యమైందని, ఆ పోరాటంలోనే బస్వరాజును కోల్పోయామని వెల్లడించారు. మరోవైపు, అగ్రనేత గణపతి గురించి స్పందిస్తూ.. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయనను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత ఆయనతో సంబంధాలు లేవని దేవ్‌జీ స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ రూపం మార్చుకుందే తప్ప తొలగిపోలేదని... దోపిడీ ఉన్నంత కాలం ఉద్యమం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, జైళ్లలో ఉన్న వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పదవుల కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, చట్టం పరిధిలోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడతానని దేవ్‌జీ ప్రకటించారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం: ప్యాపిలిలో ‘అన్నదాత సుఖీభవ‘ నిధుల విడుదల

### - డోన్ నియోజకవర్గంలో రూ.20.17 కోట్ల లబ్ధి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నంది పత్రిక –ప్యాపిలి** అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ‘అన్నదాత సుఖీభవ‘ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మూడో విడతగా రూ.6,000 ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా డోన్ నియోజకవర్గంలోని రైతులకు భారీగా లబ్ధి చేకూరుతోందని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం రూ.20.17 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని 35,011 మంది రైతులకు రూ.14.01 కోట్లు అందుతున్నాయి. పీఎం కిసాన్ 30,848 మంది రైతులకు రూ.6.16 కోట్లు లబ్ధి చేకూరుతోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన ‘సూపర్ సిక్స్‘ హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఏడాది చివరి విడతగా ప్రతి రైతు ఖాతాలో రూ.6,000 (రాష్ట్ర వాటా రూ.4,000 + కేంద్ర వాటా రూ.2,000) నేడు జమ అవుతున్నాయని వెల్లడించారు.

**వ్యవసాయానికి బడ్జెట్ భరోసా**202526 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మొత్తం రూ.8985.41 కోట్లు విడుదల చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లుగా ఉందన్నారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ఈ పథకాలు వెన్నెముకలా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, వలసల రామకృష్ణ, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏ డి ఏ సునీత, టి శ్రీనివాసులు, ఖాజాపీర్, రాజా నారాయణమూర్తి, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర, రామ్మోహన్, మద్దిలేటి,దామోదర్, ఏవో రాజేష్,మధు,రాము, ఆర్సి మద్దిలేటి, ప్రతాపరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ



**నంద్యాల రూరల్, మార్చి13(నంది పత్రిక):-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ శాఖల ద్వారా నిర్వహించిన పలు అభివృద్ధి పనులపై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సుగుణశ్రీ తెలిపారు. నంద్యాల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నంద్యాల మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిద శాఖలలో జరిగిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం డ్వామా పిడి సూర్యనారాయణ సామాజిక తనిఖీ( సోషల్ ఆడిట్) కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్ శాఖల పనుల సమీక్ష రూ. 8 కోట్ల 22 లక్షల 24 వేల 948 రూపాయల వ్యయంపై పరిశీలించడం జరిగింది , ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ..

నంద్యాల మండలంలో 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీరాజ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్), పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీల్లో అమలు చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందం సమగ్రంగా పరిశీలించింది. 202425 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సుమారు రూ. 5 కోట్ల 74 లక్షల53వేల 248 రూపాయల వ్యయంతో 532 పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో చెరువుల మరమ్మతులు, పంటకాలువల శుభ్రత, మట్టి పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు ఉన్నాయి.పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. రెండు కోట్ల 47 లక్షల 71 వెయ్యి 668 రూపాయల వ్యయంతో 46 అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో గ్రామ రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి పనులు ఉన్నాయి. మొత్తం 8 కోట్ల 22 లక్షల 24,వేల 248 రూపాయలు వ్యయం తో పనులు చేసినట్లుజరిగాయాన్నారు. సామాజిక తనిఖీ సందర్భంగా పనుల అమలు విధానం, కార్మికులకు చెల్లించిన వేతనాలు, పనుల నాణ్యత, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను గ్రామస్థుల,సర్పంచ్ ల వి వి ద అధికారుల సమక్షంలో పరిశీలించారు. కొన్ని చోట్ల మిట్నాల, పాండురంగాపురం, అయ్యలూరు, పెద్ద కొట్టాల పోలూరు, పుసులూరు,కానాల వంటి గ్రామ పంచాయతీ లలో చిన్నపాటి లోపాలు 12100రూపాయల తప్పిదం జరిగినట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వాటిని వెంటనే రికవరీ చేసి సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పెంచడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం సామాజిక తనిఖీలు కీలకమని పి.డి. డ్వామా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్,మండల అధికారులు, పంచాయతీరాజ్ ఏ ఈ శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఏ పి ఒ గణేష్ బాబు,హౌసింగ్ , సర్పంచులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**బిల్లాపురం గ్రామంలో ఘనంగా 'అన్నదాత సుఖీభవ పి.ఎం కిసాన్' నిధుల పంపిణీ కార్యక్రమం**

**ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి**







**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 13 ( నంది పత్రిక )** నంద్యాల మండలం బిల్లాపురం గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 'అన్నదాత సుఖీభవ పి.ఎం కిసాన్' పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజాకుమారి ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పి.ఎం కిసాన్ నిధులకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను జోడించి రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావులేకుండా పారదర్శక పద్ధతిలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే ఈ నగదు జమ అవుతుందని తెలిపారు. వ్యవసాయ పనులు మొదలయ్యే సమయానికి ఈ నిధులు అందడం వల్ల రైతులు అప్పుల బారిన పడకుండా తమ అవసరాలను తీర్చుకోగలుగుతారని అన్నారు. సాగునీరు, ఎరువులు, విత్తనాల సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, నంద్యాల జిల్లాను వ్యవసాయ రంగంలో మేటిగా తీర్చిదిద్దుతామని తెలిపారు జిల్లా కలెక్టర్ రాజాకుమారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా జిల్లా యంత్రాంగం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్లాపురం గ్రామ టీడీపీ ఇంచార్జి చిలకల చిన్నయ్య, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, గౌడ్ కన్నాయోహన్,రామకృష్ణారెడ్డి, రంగ ప్రసాద్, పుల్లయ్య, మునగాల విశ్వనాథ్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, బుగ్గ రాముడు, ఇమ్మడి శ్రీనివాసులు, బాలరాజు, బోప్ప బాలుడు, రాజగోపాల్ స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు బిల్లాపురం గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం..

**పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అధికారుల తనిఖీ..**

**పరీక్షా కేంద్రాల పరిశీలన అధికారుల సూచనలు..**

**పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన**



**వెలుగోడు, మార్చి 13 నంది పత్రిక:** మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్ఎస్సీ అబ్జర్వర్ అనురాధ తెలిపారు. శుక్రవారం ఆమె వెలుగోడు పరీక్షా కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. వెలుగోడు మండలంలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వెలుగోడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా లలిత కుమారి , డిపార్ట్‌మెంట్ అధికారి నరసింహులుగా , మొత్తం 14 మంది మంది పరీక్షా సిబ్బందిని విధుల్లో నియమించారు. ఈ సెంటర్లో 259 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు మండలశాఖాధికారి బ్రహ్మం నాయక్ తెలిపారు.అలాగే డిపాల్ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా గఫూర్ సాహెబ్ , డిపార్ట్‌మెంట్ అధికారిగా రాంప్రసాద్ , సహాయ డిపార్ట్‌మెంట్ అధికారిగా ప్రసాదరావు నియమింపబడ్డారు. ఈ నగరంలో 340 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వెలుగోడు మండలం వేల్పనూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లోని పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా సత్యవేదమణి , డిపార్ట్‌మెంట్ అధికారిగా జి.ఎల్.ఎన్. నరసింహులు నియమింపబడ్డారు. ఈ సెంటర్లో 134 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అధికారి తెలిపారు.ఈ సందర్భంగా మూడు కేంద్రాల సిబ్బంది పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలపై అబ్జర్వర్ సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన బెంచీలు, త్రాగునీరు మరియు ఇతర మౌలిక వసతులు సమకూర్చినట్లు మండల విద్యాశాఖ బ్రహ్మం నాయక్ తెలిపారు.

## వలసల గ్రామ తాగునీటి కష్టాలకు చెక్: వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నంది పత్రిక –డోన్** డోన్ మండలం వలసల గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరిందని ఏళ్ల తరబడి తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం వలసల గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గోరుకల రిజర్వాయర్ నుండి పైపులైన్ ఏర్పాటు గతంలో గ్రామస్తులు తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడవాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే కోట్ల, గోరుకల్లు రిజర్వాయర్ నుండి నేరుగా గ్రామానికి పైపులైన్ ఏర్పాటు చేయించారు. ఈ పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్‌కు అనుసంధానం చేసి, అక్కడి నుండి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన నీరు అందేలా పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయించారు.

**విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి** కేవలం నీటి సమస్యే కాకుండా, గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి కూడా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులకు అధికారులను ఆదేశించారు.



**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు** తమ గ్రామానికి స్వచ్ఛమైన నీటిని అందించినందుకు వలసల గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, శ్రీనివాసులు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవిలో జాగ్రత్తలు తీసుకోండి- ఆరోగ్యంగా ఉండండి

**మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి**



**బద్వేల్, మార్చి 13( నంది పత్రిక ):** ఎండలు రోజు రోజుకు పెరుగుతున్నందున ,అందుకు తగ్గట్టు జాగ్రత్తలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నర్సింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలం అనంతరాజుపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది లార్వా ,ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించారు. లార్వా గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎండలలో తేలికపాటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. మజ్జిగ టెంకాయ నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను త్రాగాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, తదితర విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ఎక్కువ పైపులైన్ పై దృష్టి పెట్టమన్నారు .పైపు లీక్ అయినచోట్ల పై అధికారుల దృష్టికి తీసుకుపోయి, యుద్ధ ప్రాతికపదిన మరమ్మతులు చేస్తున్నామన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్లు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద నియోజకవర్గానికి 14.62 కోట్లు

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 13:** శ్రీశైలం నియోజకవర్గం లో మూడవ విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా 2,5018 మంది రైతుల ఖాతాలోకి 14.062 కోట్లు జమవుతాయని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరులో లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో మూడో విడత అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. రెండున్నర గంట పాటు ప్రధానమంత్రి మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఎమ్మెల్యే బుడ్డా తో పాటు రైతు సోదరులందరూ తిలకించారు. అంతకుముందు బండి ఆత్మకూరు సమీపంలో పోలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వరిపైరును ఎమ్మెల్యే బుడ్డా పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బండి ఆత్మకూరులో 7734 మంది రైతులకు 4.57 కోట్లు మహానంది మండలంలో 4200 మంది రైతులకు 2.47 కోట్లు ఆత్మకూరులో 7257 మంది రైతులకు 4.2 కోట్లు వెలుగోడులో 58277 మంది రైతులకు 3.38 కోట్ల రూపాయల తోపాటు మొత్తం నియోజకవర్గంలో 14.62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమవుతాయని పేర్కొన్నారు. మూడో విడతలో రాష్ట్ర వాటాగా ఒక రైతుకు నాలుగు వేల చొప్పున కేంద్ర వాటాగా 2000 తో కలిపి 6000 రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి జమవుతాయని పేర్కొన్నారు. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి 20,000 అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో 14000 ఇచ్చిందన్నారు. మొదటి రెండో విడతల్లో 5000 చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాంలోని గౌహతి వేదికగా పిఎం కిసాన్ పథకం 22వ విడత నిధులను గన్నవరం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ మూడో విడత విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా పిఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ 4000 రూపాయలు నగదు జమఅవుతాయని పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి 6000 మరియు అన్నదాత సుఖీభవ 14 వేల రూపాయలు మొత్తం 20,000 ఆర్థిక సాయం మూడు సమాన విడతల్లో అందిస్తున్నామని రైతుల వ్యవసాయ అవసరమైన విత్తనాలు ఎరువులు ఇతర పరికరాలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల



మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, బూత్ కన్వీనర్ అంజద్ అలీ, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, హౌసింగ్ ఏ ఈ వాసుదేవుడు,డిప్యూటీ ఎంపీడీవోలు పురుషోత్తం, చంద్రమౌళి,నంద్యాల పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు, కంచర్ల సురేష్ రెడ్డి టిడిపి డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ మనోహర్ చౌదరి, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జము వెంకటసుబ్బారెడ్డి, ఎస్సై జగన్మోహన్, ఏ ఎస్ ఐ మా భాష, పోలీసు సిబ్బందితోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతన్నల ఖాతాలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ జమ

**- 6093 మంది లబ్ధిదారులు, రూ.3.61 కోట్ల**



**కొత్తపల్లి - నంది పత్రిక : మార్చి 13 :** రైతన్నలకు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 6093 మంది లబ్ధిదారులు, రూ.3.61 కోట్ల నిధుల విడుదల అయినట్లు మండల వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం తెలిపారు శుక్రవారం మండల వ్యవసాయ కార్యాలయంలో పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ విడుదల కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ ,క్లస్టర్ ఇంచార్జి నారపు రెడ్డి, నాంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాలను తీర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా మూడో విడతగా మండలంలో 6093 మంది లబ్దిదారులకి, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ ద్వారా 6000 /- రూపాయలు రైతుల బ్యాంకు ఖాతా లో జమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కో - క్లస్టర్ ఇంచార్జి అమర్నాథ్ యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ ,రైతు సేవ సిబ్బంది జావీద్,రైతులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతియే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**4200 రైతుల ఖాతాల్లోకి రూ.2 కోట్ల 47 లక్షల నిధులు విడుదల**

**మహానంది, మార్చి 13 (నంది పత్రిక ):-** రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కూటమి నేతలు పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం దగ్గర అన్నదాత సుఖీభవ పిఎం కిషన్ 3వ విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహానంది మండలం లోని 4200 రైతులకు రూ.2 కోట్ల 47లక్షల మెగా చెక్కును మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సబ్సిడీ రుణాలు ఇచ్చి రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి,తిమ్మాపురం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నూలు వెంకటరంగయ్య,తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్,టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామల జనార్దన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి,టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ భాష్యం రాముడు గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్,సొసైటీ డైరెక్టర్లు వంగల లక్ష్మిరెడ్డి,సుబ్బయ్య,సీఈవో భార్గవ కృష్ణ,జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త నందిపల్లె వీరభద్రుడు , హరి ప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు గని చిన్న రంగస్వామి,నీటి సంఘం అధ్యక్షుడు కసెట్టి శీను,పాశం శ్రీనివాసులు, పాల్గొన్నారు.



## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ

**మహానంది, మార్చి 13 (నంది పత్రిక ):-** మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవను ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఆలయ అలంకార మండపంలో శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీనులు గావించి,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో కన్నడ భక్తులు పాల్గొన్నారు.





# నల్లమల్ల అడవిలో ఆరిన మంటలు







## అడవుల్లో అగ్ని ప్రమాద నివారణకు చర్యలు : ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా

### పనులను పర్యవేక్షించిన తహశీల్దార్ రమాదేవి,ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి

**మహానంది మార్చి 13 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రం వెనక భాగంలోని నల్లమల అడవి ప్రాంతంలో రాసుకున్న అగ్గి రవ్వలు క్రమేనా మంటలు వ్యాపించి అడవి అంతా దగ్ధమయ్యే పరిస్థితి నెలకొంది.గురువారం అర్ధరాత్రి ఆలయం వెనక భాగంలో నల్లమల్ల అడవి ప్రాంతంలో మంటలు వ్యాపించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల – బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా,మహానంది డీఆర్వో హైమావతి,సిబ్బందితో పాటు, నంద్యాల అగ్నిమాపక సిబ్బంది తమ నైపుణ్యాలతో తమ వద్ద ఉన్న యంత్ర పరికరాల ద్వారా మంటలను అదుపుతూ చేశారు.అటవీశాఖ అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని నిరంతరయంగా పనిచేసే మంటలను అదుపులోకి తీసుకునేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ పరిస్థితిని మండల తహసిల్దార్ రమాదేవి,ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షించారు.అటవీ శాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినందుకు వారిని అభినందించారు.

**అడవుల్లో అగ్ని ప్రమాద నివారణకు చర్యలు : ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్** మహానంది క్షేత్రం పరిసర నల్లమల అడవి ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నంద్యాల – బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా పేర్కొన్నారు.

ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మహానంది లోని పర్యావరణ కేంద్రం వద్ద ఒక నీటి ట్యాంకర్ ను అందుబాటులో ఉంచామన్నారు.అడవి ప్రాంతాల్లో నేలపై ఆకులు ఎండినా, తుప్పలు వాటి అంతట అవే కుళ్లి నేలపై సారముల ఏర్పడతాయని వాటిని, కాల్చి బూడిద చేయరాదని చెప్పారు.మహానంది క్షేత్రానికి దేవదర్శనార్థం వచ్చే భక్తులు, ప్రజలు అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు, మంటలకు సహకరించే వస్తువులు పడే రాదని చెప్పారు. అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ.



**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వల మోడల్ స్కూల్ లో శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయపాలన పాటించాలని, సరియైన సమయంలో హాజరై మంచిగా పరీక్షలు వ్రాసి మోడల్ స్కూల్ ను జిల్లాలో మొదటి స్థానం వచ్చేలా చెయ్యాలని సూచించారు. విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో ఉండాలని, మానవ ప్రయత్నంలో ఎలాంటి లోపం లేకుండా ఉంటే దానికి ఫలితం అనుకూలంగా ఉంటుందని, సానుకూలంగా, పాజిటివ్ ధోరణి కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పరిమి నవీన్, ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, ఉప సర్పంచ్ పెదగాని రవి, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కందిపాటి నాగరాజు, నాయకులు గండి శ్రీను, జయిందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, పార్థసారథి, యాకయ్య, రమేష్, దుర్గాప్రసాద్, శ్రీదేవి, హెల్త్ కేర్ ప్రవళిక, నర్సయ్య, సోమయ్య, చంద్రశేఖర్, చంద్రమోహన్, విద్యార్థులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే సంస్కారం, చదువు వస్తుంది:ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు




**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ రెగ్యులర్ యాక్టివిటీ శిబిరంలో భాగంగా చివరి రోజు కార్యక్రమంలో రాబోయే భవిష్యత్ కార్యాచరణ చేసుకునే బాధ్యత విద్యార్థులు అలవర్చుకొని, తమ లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు ప్రణాళికలు చేసుకొని, సంస్కారం అలవర్చుకొని, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధులన్నీ పరిశుభ్రం చేసి, ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ తీసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ్యా నాయక్, ఉప సర్పంచ్ గణపారపు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామ వార్డు సభ్యులు నలమాస సందీప్, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాల ఎంపికలు.





**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల కేసముద్రం స్టేషన్ లో శుక్రవారం మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ కాలేరు యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బందెల రాజుతో కలిసి హాజరై ఎంపిక పోటీలకు విచ్చేసిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు నాలుగో తరగతిలో క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను నిర్వహించడం వలన అనేకమంది విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోటీలకు హాజరైన విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్, రన్, ఫ్లయింగ్ స్టార్ట్, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ మొదలగు పరీక్షలను నిర్వహించినట్లు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. మండలం నుండి ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 నుండి ఏప్రిల్ ఒకటి వరకు జరిగే జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ కొప్పుల శంకర్, దామర్ల విజయ్ చందర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. పేదలను దెబ్బతీస్తే మాత్రం పోరాటమే: రాంచందర్ రావు

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని తెలిపారు. అయితే, 'గాంధీ సరోవర్' వంటి ప్రాజెక్టుల కోసం మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదని, ఇళ్లకు నష్టం కలగకుండానే నదిని శుద్ధి చేయవచ్చని ఆయన సూచించారు.

## ఎంపి యుపీఎస్ బేరువాడలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**కేసముద్రం మండలం, బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు టీఎల్ఎం, నల్లబల్లను ఉపయోగించి, తోటి విద్యార్థులకు పాఠాలను బోధించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా రోహిత్, మండల విద్యాశాఖ అధికారిగా ధరావత్ రజిత, ప్రధానోపాధ్యాయులుగా వాంకుడోత్ హిందూ, ఉపాధ్యాయులుగా సంజన, సాగరిక, మహిత, ప్రణీత, లహరి, జాస్మిన్, లాస్య, విక్రమ్, సాయిరాం, అభిరామ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వాగ్య, ఫైజుద్దీన్, శ్రీనివాస్, శ్రీలత, రాహుల్ కుమార్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.



**మహబూబాబాద్, మార్చి 13(నంది పత్రిక):**శుక్రవారం ఐడిఓసి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం లోని వివిధ విభాగాలలో కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, ఆన్ లైన్ ద్వారా ఫైలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాలలో పరిశుభ్రత పాటించాలని, పెండింగ్ ఫైల్స్ త్వరగా క్లియరెన్స్ చేయాలని, ప్రజావాణి తదితర అంశాలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేదా సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కార మార్గం చూపెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పవన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## ప్రతి వినియోగదారుడు బాధ్యతగా తన హక్కును వినియోగించుకోవాలి.

### సురక్షిత ఉత్పత్తులు వినియోగదారుల నమ్మకం కరపత్రావిష్కరణ.

### రెవిన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్



**మహబూబాబాద్, మార్చి 13(నంది పత్రిక):**ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగదారుల కొరకు న్యాయపరమైన, బాధ్యతయుతమైన సురక్షిత ఉత్పత్తులు వినియోగదారుల నమ్మకంకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాద్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019 వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు, జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశాలను విపులంగా వివరించారు. వినియోగదారుల చైతన్యము కొరకు సురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని, ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారం ఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని, ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని, ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని, ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల చట్టం అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి రమేష్, డిసిఐసి ఇంచార్జి వి.సుధాకర్, ఛైర్మెన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు, షేక్ జానీ, మహబుబాబాద్ వినియోగదారుల సంక్షేమ సంఘాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

### డి ఇ ఓ జనార్ధన్ రెడ్డి వెల్లడి..

**బనగానపల్లె మార్చి 13నందిపత్రిక** 16 నుండి మొదలవనున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డి ఇ ఓ జనార్దన్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాలు జిల్లాలో మొత్తం 130 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు..పరీక్షలకు 25,035 మంది విద్యార్థులు హాజరు పరీక్షల నిర్వహణకు 130 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,మరియు 130 మంది డిపార్ట్మెంట్ అధికారులను విధుల్లోకి నియామకం.పర్యవేక్షణ కోసం 30 మంది ఫ్లయింగ్ స్క్వాడ్..అదనంగా 6 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు.పరీక్షల సమన్వయం కోసం 12 మంది కస్టోడియన్లు నియామకం..ప్రశ్నాపత్రాల భద్రతకు 12 స్ట్రాంగ్ రూమ్ పాయింట్లు ఏర్పాటు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్,వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశాం..విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని డీఈవో సూచించారు.ఉపాధ్యాయులు,పోలీసుల,రెవెన్యూ శాఖల సమన్వయంతో పరీక్షల నిర్వహణ చేస్తున్నట్లు వెల్లడించారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె మార్చి 14నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైలం తొగట వీర క్షత్రియ అన్నదాన సత్రానికి తాత్కాలిక కమిటీ నియమించాం : జిల్లా అధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ



**నందికొట్కూరు, మార్చి13 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా శ్రీశైలంలోని అఖిల భారత తొగట వీర క్షత్రియ సంఘం శ్రీ చౌడేశ్వరి దేవి నిత్య అన్నదాన సత్రం నిర్వహణ నిమిత్తం శుక్రవారం తాత్కాలిక పాలక కమిటీని రాష్ట్ర కమిటీ అధికారికంగా నియమించినట్లు నంద్యాల జిల్లా తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతనంగా నియమించబడిన కమిటీ పూర్తిగా తాత్కాలికమైనదని దీని పదవీకాలం ఈరోజు నుండి సరిగ్గా ఆరు మాసాల పాటు మాత్రమే అమలులో ఉంటుందన్నారు. ఈ ఆరు నెలల గడువులోగా నూతనంగా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని (రెగ్యులర్ కమిటీని) ఎన్నుకొని బాధ్యతలు అప్పగించవలసి ఉంటుందన్నారు. నూతన తాత్కాలిక కార్యవర్గ సభ్యుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.. మోడం వీరాంజనేయ ప్రసాద్ అధ్యక్షునిగా , కొప్పుల సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ (కార్యాధ్యక్షుడు)గా,సురువు శ్రీలత– ఉపాధ్యక్షురాలుగా, నలమార అరుణ్ బాబు ఉపాధ్యక్షులుగా, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి – ప్రధాన కార్యదర్శిగా, ఉప్పు సుబ్బరాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ (వ్యవస్థాపక కార్యదర్శి)గా, నరమాల శ్రీనివాసరావు – కోశాధికారిగా, చౌడం వెంకట సత్యనారాయణ ఉప కోశాధికారిగా, గుద్దిటి నరసింహులు – కార్యవర్గ సభ్యుడు గా, దేవరెంటి రేణుక – కార్యవర్గ సభ్యురాలుగా, బదినేహాళ్ కృష్ణవేణి– కార్యవర్గ సభ్యురాలుగా కమిటీని ఏర్పాటు చేయడమైందన్నారు. అన్నదాన సత్రంలో భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ విద్యార్థిని గోల్డ్ మెడల్ కైవసం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . (నంది పత్రిక ):**ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సీనప్స్ (కౌన్సిల్ ఆఫ్ నర్చారింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్స్ )ఒలంపియాడ్ పరీక్షల్లో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సాయిబాబా నగర్ బ్రాంచ్ విద్యార్థిని అయిన జి.లహరి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించి లాప్టాప్ మరియు గోల్డ్ మెడల్ పొందిన సందర్భంగా బ్రాంచ్ ప్రిన్సిపాల్ దివ్య ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ డి హెడ్ నరేష్ , రూప్ కోష్ , ఏ జి ఎం ప్రశాంత్ ఆర్ఐ చంద్రమౌళీశ్వర్ రెడ్డి జెడ్ సి శివ, నాగలక్ష్మి, తస్లీమ్ బ్రాంచ్ ప్రిన్సిపల్స్ అంజనీ దేవి,రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బ్రాంచెస్ స్థాపించిన రెండో సంవత్సరంలోనే ఆల్ ఇండియా స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించడం హర్షనీయమని అన్నారు. ప్రిన్సిపల్ దివ్య తేజ మాట్లాడుతూ ఐఎస్ఈవో విభాగంలో 56వ ర్యాంకు సాధించిన శ్రీవల్లి 87వ ర్యాంక్ సాధించిన ఎస్ లాలిత్య ఐఎస్ఎస్ఓ విభాగంలో 41వ ర్యాంకు సాధించిన తన్విక రెడ్డి 100 లంక సాధించిన తన్వితలకు మెడల్స్ అందజేసి సత్కరించారు. మెడల్స్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఏ జి ఎం ప్రశాంత్ మాట్లాడుతూ ఈ విధంగా కేవలం అకాడమిక్స్ లోనే కాక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నందు అన్నింటిలో ముందుకు వెళు తున్న మా నారాయణ విద్యార్థులకు మా అభినందనలు అని అభినందనలు తెలియజేశారు.ఇటువంటి విజయాలు సాధించడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న నారాయణ యాజమాన్యానికి వైస్ ప్రిన్సిపాల్ విజయదుర్గ ఏవో హరి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కందిపాటి రాము కుటుంబ సభ్యులకు మార్కెట్ చైర్మన్ పరామర్శ.



**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**మండలం లోని కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి రాము ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటూ రాము చిత్ర పటానికి నివాళు లర్పించారు. అనంతరం రాము కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అండ దండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందిస్తామని భరోసా కల్పించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):**కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉత్సాహంగా పాఠాలు బోధించారు. ఎంఈఓ గా జి.గౌతమ్, ప్రధానోపాధ్యాయులుగా ఎం.డి.మహారున్నిసా, ఉపాధ్యాయులుగా అభిషేక్, చందన, అభి, రిషిత్ కుమార్, జెస్సికా, సరయు, అక్షిత, లాస్య, పృథ్వీరాజ్, రషీద్ బాబా, విద్యేష్ గౌడ్, హేమంత్, సుచేతన్ లు వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమబోధన కనబర్చిన చాత్రోపాధ్యాయులకి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమాదేవి మాట్లాడుతూ భవిష్యత్ లో విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులుగా మారాలని, బోధన వైపు మక్కువ పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.నర్సింహరాజు, ఎమ్.నరసింహ స్వామి, బి.శ్రీను, యూ.ప్రణయ్ కుమార్, బి.సురేష్ కుమార్, టి.వి.బీజాయ్ లు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల మూడో విడత పంపిణీ కార్యక్రమం



**భీమవరం ఉండి: బ్యూరో చీఫ్ మార్చి 13, నంది పత్రిక**

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల కింద 3వ విడత పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ 3వ విడత మరియు పీఎం కిసాన్ 22వ విడత నిధుల పంపిణీ సందర్భంగా ఉండి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో మొత్తం 9,629 మంది రైతులకు పెట్టుబడి సాయంగా రూ.5 కోట్లు 45 లక్షలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.4,000 మరియు కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.2,000 చొప్పున మొత్తం రూ.6,000 రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, రైతాంగానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు చిరుధాన్యాల సాగుపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఉండి నియోజకవర్గంలో 9,629 మంది రైతులకు రూ.5 కోట్ల 45 లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు, నూతన ఆలోచనలు అవలంబించి వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఉండి



నియోజకవర్గంలో సేంద్రీయ వ్యవసాయానికి మంచి అవకాశాలు ఉన్నాయని, రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్. వెంకటేశ్వరరావు, ఏడీఏలు కే.ప్రతాప్ జీవన్, ఎంఏఓలు నిమ్మల శ్రీనివాస్, సంధ్య, రమేష్ నాయుడు, ప్రియదర్శిని, ఏఎంసీ చైర్మన్ కె. రామచంద్రరాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, పాలకోడేరు సొసైటీ ప్రెసిడెంట్ కొత్తపల్లి నాగరాజు, ఉండి సర్పంచ్ సౌజన్య బెనర్జీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య చరిత్రలో కవయిత్రి మొల్ల కు ప్రత్యేక స్థానం ఉంది: జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 13, నంది పత్రిక** విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలో రచించడం గర్వించదగ్గ విషయమన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో కవయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం సాహిత్య అభిమానులకు ఎంతో ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు సులభంగా అర్థం చేసుకునే భాషలో ఆమె రచనలు ఉండటం గొప్ప విశేషమని తెలిపారు. ప్రస్తుత తరం యువత మొల్ల వంటి మహానుభావుల సాహిత్యాన్ని తెలుసుకుని, వారి విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. మహిళలు విద్యా, సాంస్కృతిక రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ.వి సూరిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వసతి గృహాల సంక్షేమ అధికారులు రవీంద్రబాబు, కళ్యాణి,భూలక్ష్మి, వినీల,శ్రీనివాస్ బాబు, పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లాలోని 1,03,761 మంది రైతులకు అన్నదాత సుఖీభవ







### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**తాడేపల్లిగూడెం(వెంకట్రామన్నగూడెం): బ్యూరో చీఫ్ మార్చి 13, నంది పత్రిక.** వెంకట రామన్నగూడెం ఉద్యానవన విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రం నందు అన్నదాత సుఖీభవ - పి.యం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాలలో మూడవ విడత నగదు జమ కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద మూడో విడత సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగిందని అన్నారు. ఈ ఏడాది మూడవ విడతగా ఒక్కో రైతు ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేలు, కేంద్ర కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు మొత్తం రూ.6వేల రూపాయలు ఖాతాలకు జమ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 1,03,761 మంది రైతులకు మూడవ విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.41.50 కోట్లు, కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.17.29 కోట్లు మొత్తం రూ.58.79 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని భూ యజమానులు, కౌలు రైతుల సంక్షేమ కోసం ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. రైతులకు ఎటువంటి విపత్కర పరిస్థితులు వచ్చిన ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయంలో ఇన్పుట్ సబ్సిడీ తగ్గించేందుకు డ్రోన్ల వినియోగాన్ని పెంచడం జరిగిందన్నారు. దీనికి సబ్సిడీపై ఇప్పటికే 45 డ్రోన్లన జిల్లాలో అందజేయడం జరిగింది తెలిపారు. అలాగే రైతులకు సబ్సిడీపై అనేక వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయడం జరిగినదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు నిరంతరాయంగా సమీక్షించుకుంటూ అభివృద్ధి పనులను ముందు తీసుకెళు న్నారని ఇందుకు శాసనసభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా నగదు ఖాతాలో జమ కాకపోతే సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులను ఆదుకుంటామనే మాటను నిలబెట్టుకుంటున్నాయని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లగలమని, మన జిల్లా కలెక్టర్ తమ వంతు సహకారంగా నియోజకవర్గానికి ఎంతో కృషి చేస్తున్నారని సభ ముఖంగా అభినందించారు. నియోజకవర్గంలోని మామిడి, ఉల్లి, కోకో రైతులను ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఎరువులు కొలతలు లేకుండా ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాగం చేపట్టిన చర్యలు కారణంగా ప్రతి ఒక్క రైతు సంతోషంగా ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లు నిర్వహించిన 24 నుండి 48 గంటల లోపే రైతులకు ఖాతాల్లో నగదు జమ జరగటం మీ అందరికీ తెలిసిందే అన్నారు. రవాణా చార్జీలు జమ కావడంపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, ఆ మొత్తం కూడా జమ అయ్యేలా చూస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కె. ధనుంజయ రావు, తాడేపల్లిగూడెం ఆర్డీవో ప్రవీణ్ కుమార్, హార్టికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా. చ.రూత్, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వరాల మల్లికార్జున్, టైలర్స్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాసపుస్వామి, తాడేపల్లిగూడెం ఎ.ఎమ్.సి చైర్మన్ మంగ రమేష్, హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.మాధవి, తాడేపల్లిగూడెం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట భీమ శంకర్, వ్యవసాయ శాఖ డి.డి లలిత సుధ, ఏ.డి ఆర్.గంగాధర్ రావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రత్యేక అధికారి జీవికే మల్లికార్జున రావు, కొవ్వూరు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.వెంకటస్వామి, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పి.శేషులత, పెంటపాడు జడ్పిటిసి యు.వరలక్ష్మి , ఎంపీపీ కె.వెంకటలక్ష్మి, వెంకటరామన్నగూడెం గ్రామ సర్పంచ్ పి.నాగ అంజుష,వెంకటరామన్నగూడెం ఎంపీటీసీ సిహెచ్.సత్యనారాయణ, తాడేపల్లిగూడెం మాజీ ఏఎంసి చైర్మెన్ పాతూరి రామప్రసాద్ చౌదరి, తహసిల్దారులు సునీల్ కుమార్, రాజరాజేశ్వరి, రైతులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లేరు సరస్సు పర్యావరణ పరిరక్షణ కోసం సమగ్ర కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి:ప్రిన్సిపల్ సెక్రెటరీ



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 13, నంది పత్రిక** కొల్లేరు సరస్సు పర్యావరణ పరిరక్షణ కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. అమరావతి నుండి శుక్రవారం ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొల్లేరు పర్యావరణ పరిరక్షణపై సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని రెవెన్యూ, మత్స్య, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థ సి ఎస్ ఐ ఆర్‌నీరి కొల్లేరు పర్యావరణ పరిరక్షణపై నిర్వహిస్తున్న అధ్యయనాన్ని ఆధారంగా తీసుకొని రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్య శాఖలు సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కొల్లేరు సరస్సులో వ్యర్థాలు చేరకుండా నివారించడం అన్ని శాఖల బాధ్యత అని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమావేశమై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొల్లేరు సరస్సులో వ్యర్థ పదార్థాలు కలువకుండా అరికట్టేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి, ఆకివీడు తహసీల్దార్ ఎం.డి ఫరూక్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులకు జింక పిల్లను అప్పగించిన రైతు పార్థసారథి.



**బేతంచెర్ల మార్చి 13 (నందిపత్రిక ).** బేతంచెర్ల మండలము గోర్లగుట్ట గ్రామంలో పార్థసారథికి అనే రైతుకు తన పొలంలో జింక పిల్ల కనిపించడంతో ఇంటికి తీసుకువచ్చి, అటవీ అధికారులకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి మక్బుల్, బేతంచెర్ల ఫారెస్ట్ సెక్షన్ అధికారి విజయమ్మ కు పార్థసారథి రైతు ఫారెస్ట్ అధికారులకు జింక పిల్లను అప్పగించారు. ఫారెస్ట్ అధికారులు పశు వైద్యశాలలో చూపించి ఫారెస్ట్ లో వదిలి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంతోషమే రాష్ట్ర సుభిక్షం

- **ఉగాది కానుకగా రైతులకు 'అన్నదాత సుఖీభవ 3.0'**
- **కూటమి హామీ అమలు రైతు ఖాతాల్లో రూ.6 వేల జమ**
- **పీఎం మోడీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతులకు అన్నదాత సుఖీభవ ఏడాదికి రూ.20 వేల సాయం పూర్తి**

**అమరావతి/సూరంపల్లి బ్యూరో చీఫ్, మార్చి 13:లి నంది పత్రిక** రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఉగాది సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి అన్నదాత సుఖీభవ 3.0 ద్వారా ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.6,000 చొప్పున జమ చేసామని చెప్పారు. ఈ విడత కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2,676 కోట్లు ఖర్చు పెట్టాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 2025 ఆగస్టు 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండో విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఇచ్చిన రూ.6 వేలతో కలిపి రైతులకు ఏడాదికి హామీ ఇచ్చిన రూ.20 వేల సాయం పూర్తయిందని తెలిపారు. ఈ పథకం రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు బలంగా నిలుస్తూ రైతుల జీవితంలో నమ్మకాన్ని పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని మంత్రి వెల్లడించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. సబ్సిడీలపై వ్యవసాయ పరికరాలు అందిస్తూ వ్యవసాయంలో సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని మంత్రి



తెలిపారు. పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రానికి అంకితం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీలుగా సుమారు రూ.310 కోట్లు చెల్లించామని, ఉల్లి, కోకో వంటి పంటలకు ధరల స్థిరీకరణ నిధి కింద రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి చెప్పారు. 202627 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752.12 కోట్లు కేటాయించి రైతు ప్రాధాన్య ప్రభుత్వంగా నిలిచామని మంత్రి తెలిపారు. సాంకేతిక కారణాల వలన ఇబ్బంది పడిన హెల్డోవర్ సాగు రైతులను కూడా అన్నదాత సుఖీభవ పరిధిలోకి తీసుకొచ్చామని అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ట్రేడ్ లైసెన్స్ పాత రుసుములతోనే చెల్లించండి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ రుసుములను పాత ధరల ప్రకారమే చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని నిర్ణీత గడువులోగా ట్రేడ్ లైసెన్స్ రుసుములు చెల్లించాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ రుసుముల తగ్గింపునకు సంబంధించి గత నెల 6వ తేదీన మంత్రి టీజీ భరత్ తగ్గించాలని నిర్ణయించి, తగ్గించే అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. అనంతరం పరిపాలన అనుమతులు, సాంకేతిక సమస్యలను పరిష్కరించి ప్రస్తుతం పాత ధరల ప్రకారమే వసూలు చేసేలా కల్పించిన వెసులుబాటును వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉంటుందని, తదనంతరం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మాదకద్రవ్యాల తయారీపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) భారీ కొరడా ఝుళిపించింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పారిశ్రామిక వాడలో ఎన్‌డీపీఎస్ చట్టం-1985 పరిధిలోకి వచ్చే సైకోట్రోపిక్ పదార్థమైన అల్ప్రజోలంను రహస్యంగా తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ గుట్టు రట్టు చేసింది. 'ఆపరేషన్ వైట్ హ్యామర్' అనే కోడ్‌నేమ్‌తో మార్చి 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈ మెరుపు దాడుల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రసాయనాల తయారీ యూనిట్ ముసుగులో పూర్తిస్థాయి పారిశ్రామిక వసతులతో అల్ప్రజోలం తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిపిన సోదాల్లో రూ.47 కోట్ల విలువైన 237 కిలోల అల్ప్రజోలంతో పాటు, 800 కిలోలకు పైగా కీలక ముడి పదార్థాలు, 2,860 లీటర్ల వివిధ రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రియాక్టర్లు, డ్రైయర్లు, సెంట్రిఫ్యూజ్ వంటి భారీ పారిశ్రామిక పరికరాలను సీజ్ చేసినట్లు డీఆర్ఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇది వ్యవస్థీకృతంగా, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ తయారీ కేంద్రమని అధికారులు నిర్ధారించారు. ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. రసాయన, ఫార్మా రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఓ కెమిస్ట్ ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తేలింది. అతడికి మరో వ్యక్తి సహకరిస్తూ హైదరాబాద్‌లో ముడి పదార్థాల సేకరణ, తయారైన డ్రగ్స్ పంపిణీ బాధ్యతలను చూసుకునేవాడు. వీరిద్దరూ అల్ప్రజోలం అక్రమ తయారీ కోసమే ఈ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని అధికారులు

## దడువాయి సంఘం నూతన అధ్యక్షుడిగా మోటపోతుల శ్రీనివాస్ ఎన్నిక.

**కేసముద్రం, మార్చి 13(నంది పత్రిక):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ దడువాయి సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా మోటపోతుల శ్రీనివాస్, ఉపాధ్య క్షుడిగా కొడారి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎర్రంశెట్టి సురేష్, సహాయ కార్యదర్శిగా అల్లి వేణుగోపాల్, కోశాధికారిగా బేతి రాజు, సహాయ కోశాధికారిగా ఎర్రంశెట్టి మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్రబోతుల యాకస్వామి, మన్నెబోయిన అరుణ్ కుమార్, బానోతు రవీందర్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మోటపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ దడువాయిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘం సభ్యుల ఐక్యతతో మార్కెట్‌లో పనిచేసే దడువాయిల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com